ప్రజాశక్తి
మంగళవారం 11 ఫిబ్రవరి 2025 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

జెండా ఊపి..ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ తమీమ్అన్సారియా

వెట్టిచాకిరీ నిర్మూలనకు కృషి

- కలెక్టర్ తమీమ్ అన్సారియా
- ఒంగోలులో అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వెట్టిచాకిరీ నిర్మూలనకు అందరూ కృషి చేయాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా తెలిపారు. వెట్టిచాకిరీ నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం విద్యార్థులతో ఒంగోలులో నిర్వహించిన అవగాహన ర్యాలీని, ప్రచార వాహనాన్ని ప్రకాశం భవనం వద్ద ఆమె జెండా ఊపి.. ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ 1976 సంవత్సరం ఫిబ్రవరి 9న వెట్టిచాకిరీ నిర్మూలన చట్టం అమలులోకి వచ్చిందన్నారు. ప్రజలకు వెట్టి చాకిరీ నిర్మూలనపై అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ గాయత్రీదేవి, డిఎం హెచ్ఒ డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, డిఇఒ ఎ.కిరణ్ కుమార్, డిఎస్ఒ పద్మశ్రీ, డిసిపిఒ దినేష్ కుమార్, ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ప్రియాంక, శ్యామ్, సార్డ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతి నిధి సునీల్కుమార్, హెల్ప్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సాగర్ పాల్గొన్నారు.

విష ప్రభావం కలిగిన వడ్లు తిని 35 గొర్రెలు మృతి

4లో

'వెలిగొండ'కు నిధులివ్వకుంటే..

మరో ఉద్యమం తప్పదు..

- బడ్జెట్లో ప్రాజెక్టుకు రూ.2 వేల కోట్లు కేటాయించాలి
- 20న తహశీల్దార్ కార్యాలయాల వద్ద ఆందోళన
- సిపిఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు

ప్రజాశక్తి-మార్కాపురం

వెలిగొండ ప్రాజెక్టుకు నిధుల కేటాయింపులో పాలకులు శ్రద్ధ చూపకపోతే మరో ఉద్యమం తప్పదని సిపిఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు హెచ్చరించారు. వెలిగొండ ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన నిర్వాసితులను ప్యాకేజీతో ఆదుకోవాలని, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. 'పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు' నిర్మాణం పూర్తయ్యేందుకు రాష్ట్ర బడ్జెట్లో రూ.2 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. పశ్చిమ ప్రకాశంలోని వెలిగొండ పరిధిలోని 23 మండలాల్లోని సిపిఎం ప్రతినిధులతో వెలిగొండ కోసం సన్నాహక సమావేశం స్థానిక ఎన్జిఒ హోమ్లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.సోమయ్య అధ్యతన సోమవారం జరిగింది. ముఖ్యఅతిథిగా షేక్ మాబు మాట్లాడారు. పశ్చిమ ప్రకాశం తీవ్ర వెనుకబాటుకు గురైన విషయం పాలకులకు తెలియనిదేమీ కాదన్నారు. ప్రస్తుత బడ్జెట్లో రూ.2 వేల కోట్లు కేటాయిస్తే పనులు పరుగులు పెడతాయని, తద్వారా ఏడాదిలో నీటిని విడుదల చేసుకోవచ్చన్నారు. మొదటి సొరంగం పనులు 100 శాతం పూర్తి అయ్యాయని, నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజి ఇవ్వడంతో పాటు ఫీడర్ కెనాల్లో చిన్నపాటి పనులు పూర్తి చేస్తే నీటిని విడుదల చేసేందుకు అవకాశం లేకపోలేదన్నారు. వచ్చే వరదల సీజన్ నాటికి మొదటి సొరంగం ద్వారా నీటిని విడుదల చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుపై జిల్లాలోని మంత్రులు, ఎమ్మెల్యేలు ఒత్తిడి చేయాలన్నారు. వెలిగొండపై అబద్ధాలు చెబుతూ మభ్య పెట్టే మాటలు ఇకపై వద్దన్నారు. నిధులు కేటాయించాలని, ప్రాజెక్టును పూర్తి చేయాలని, తద్వారా అన్ని రంగాల్లో వెనుకబాటులో ఉన్న ఈ ప్రాంత ప్రజలపై అభిమానాన్ని చాటుకోవాలన్నారు. వెలిగొండ విషయంలో గతంలో మాదిరిగా ఉండదన్నారు. ఉద్యమం ఉధృతంగా చేపట్టేందుకు సిపిఎం సన్నద్ధమవుతోందన్నారు. అన్ని రంగాల ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమంలో పాల్గొనేలా పనిచేయాలన్నారు. రైతులు, రైతు కూలీలను, ఇతర రంగాల ప్రజలు వెలిగొండ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలన్నారు. మరో ఉద్యమంతో మాత్రమే వెలిగొండ సాధ్యమవుతుందని చెప్పారు. ఈ నెల 20న అన్ని మండల కేంద్రాల్లో తహసీల్దార్ కార్యాలయాల వద్ద ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

వెలిగొండకు రూ.2 వేల కోట్లు ▶ 2లో

పిడిఎఫ్ అభ్యర్థికి

నీరాజనం

- కెఎస్.లక్ష్మణరావు నామినేషన్ దాఖలు
- వేలాదిగా తరలివచ్చిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మిక, ప్రజా సంఘాలు
- భారీ సభ, ర్యాలీ
- ఓటర్ల నుండి మంచి స్పందన వస్తోంది: కెఎస్

గుంటూరు కలెక్టర్కి నామినేషన్ పత్రాలు అందిస్తున్న లక్ష్మణరావు

ప్రజాశక్తి-గుంటూరు

కృష్ణ-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గానికి ఈ నెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫోరం(పిడిఎఫ్) అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ సందర్భంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, తదితర ప్రజా సంఘాల కార్యకర్తలు వేలాది మంది తరలివచ్చారు. స్థానిక వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగిన సభలో దాదాపు 70 సంఘాల నాయకులు పాల్గొని సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే మస్తాన్వలి, యువజన నాయకులు చందు మద్దతు తెలిపారు. కెఎస్ లక్ష్మణరావుకు నామినేషన్ ఫీజును అంగన్వాడీ యూనియన్ నాయకులు అందజేశారు. అనంతరం వెంకటేశ్వర విజ్ఞాన మందిరం నుండి నగరంపాలెం మీదుగా కలెక్టరేట్ వరకూ భారీ ర్యాలీ జరిగింది. తొలుత యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో కెఎస్ విరవు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా తప్పు చేస్తే తప్పని చెబుతూ, మంచి చేస్తే అభినందిస్తూ నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నామని చెప్పారు. ఎన్నో ఆశలతో ప్రజలు కూటమి ప్రభుతాన్ని ఎన్నుకున్నారని, కానీ 8 నెలలకే అసంతృప్తి పెద్ద ఎత్తున వస్తోందన్నారు. రాబోయే కాలంలో 15 వేల పాఠశాలలు మూతపడబోతున్నాయని చెప్పారు. నిర్బంధం పెరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో లక్ష్మణరావు లాంటి నిజాయతీపరులను ఎన్నుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చట్ట సభలలో బడా కోటీశ్వరులు పెరిగిపోయారని, మన కోసం మనమే చట్టాలు చేసుకోవాలని చట్ట సభలను కూడా ఆక్రమించారన్నారు. దీంతో ప్రజాసమస్యలను వారు పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. చట్ట సభల్లో ప్రజల కోసం నిలబడే వ్యక్తి లక్ష్మణరావు అని తెలిపారు. ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి, జనచైతన్య వేదిక అధ్యక్షులు వి.లక్ష్మణరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ▶ 3లో

సభలో మాట్లాడుతున్న కెఎస్.లక్ష్మణరావు

అప్పుడు వాళ్లు..ఇప్పుడు వీళ్లు.!

- ఎవరు ప్రతిపక్షంలో ఉన్నా బాధితులే..
- ప్రోటోకాల్ పాటింపుపై పార్టీల వైఖరి తీరుతెన్నూ

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

జిల్లా పరిషత్ సమావేశం ముగింపు దశలో ఒక్కసారిగా ప్రోటోకాల్ వ్యవహారం హాట్టాపిక్గా మారింది. వైసిపి సభ్యులు వ్యూహాత్మకంగా ఈ అంశాన్ని ఎత్తారని, ప్రశాంతంగా సాగిన జడ్పీ సమావేశాన్ని చివరిలో గందరగోళంలోకి నెట్టారని మంత్రులు, పాలకపక్ష ఎమ్మెల్యేలు భావిస్తున్నారు. అయితే అనుకోకుండా ఈ అంశం ముందుకు వచ్చిందని వైసిపి జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్రెడ్డి అంతర్మథనం చెందుతున్నారు. జిల్లా సమస్యలపై చర్చ, అభివృద్ధి తప్ప రాజకీయాలకు ఇక్కడ చర్చవద్దని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభంలోనే చెప్పారు. అందుకు తగ్గట్టుగానే ఆఖరు నిమిషం వరకూ సమావేశం ప్రశాంతంగా సాగింది. సుమారు నాలుగు గంటల వరకూ ఇద్దరు మంత్రులు, అధికారులు సమావేశంలో ఉండి వైసిపి సభ్యులు అడిగిన ప్రతి అంశానికీ సమాధానం చెప్పారు. అధికారులకూ తగు ఆదేశాలిచ్చారు. జడ్పీ పాలకపక్షం వైసిపి చేతిలో ఉన్నా ఇద్దరు మంత్రులతో పాటు తెలుగుదేశం ఎమ్మెల్యేలు కూడా హాజరయ్యారు. పలు అంశాలపై చర్చ సజావుగానే సాగింది. ఆఖరు నిమిషంలో వైసిపి ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు ఈ అంశాన్ని ప్రస్తావించారు. ప్రభుత్వ కార్యక్రమాలకు తమకు కనీస ఆహ్వానం కూడా లేదన్నారు. ఆయనకు మద్దతుగా వైపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కూడా గొంతు కలిపారు. తమకూ అధికారిక కార్యక్రమాలకు ఆహ్వానించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. జడ్పీటీసీలు కూడా అందుకొని ఆవేశాలతో ఊగిపోయారు. దీనిపై మంత్రి డోలా స్పందిస్తూ గతంలో ఎలా వ్యవహరించారో గుర్తుచేసుకోవాలంటూ ఘాటుగా సమాధానం చెప్పారు. ప్రోటోకాల్ వ్యవహారాలు మాట్లాడుకోవాలంటే మరో సమావేశం పెట్టుకుని ఎవరు ఎలా వ్యవహరించారో అన్నీ చర్చిద్దామని, అందుకు సిద్ధమేనా.? అంటూ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కూడా చురకలు వేశారు. వెంటనే దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి తమ పార్టీ సభ్యులను సముదాయించి వారినుంచి మైకు లాక్కున్నారు. ఈ విషయంపై చర్చని నిలిపేశారు. సమావేశాన్ని ఛైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ముగించారు. ఈ చర్చ యాదృచ్ఛికంగా జరిగిందా? వ్యూహాత్మకంగా జరిగిందా? అనే అంశాన్ని కాసేపు అలా ఉంచితే ▶ 2లో

అప్పుడు వాళ్లు..ఇప్పుడు వీళ్లు.!

(మొదటిపేజీ తరువాయి)

ప్రోటోకాల్ విషయాన్ని ఎవరు ఎలా పాటించారనే విషయాన్ని గుర్తుచేసుకోవాల్సి ఉంది. ఎవరు అధికారంలో వుంటే వాళ్లు దీన్ని దారి తప్పిస్తున్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులను గౌరవించడం లేదు. అధికారిక కార్యక్రమాలకు ఆహ్వానించడం లేదు. దీన్ని పాటించడానికి యంత్రాంగంలో ఓ విభాగం కూడా ఉంది. అధికారులు ధిక్కరించినా దీన్ని పర్యవేక్షించి చర్యలు తీసుకునేందుకు శాసనసభా కమిటీ కూడా ఉంది. ఇన్ని యంత్రాంగాలున్నా ప్రోటోకాల్ మాత్రం అమలు కావడం లేదు. ఎందుకంటే అందుకు బాధ్యత పాలకపక్ష నేతలదే.. ఎవరు అధికారంలో ఉంటే వాళ్లు దాన్ని తుంగలో తొక్కుతున్నారు. గతంలో వైసిపి నేతలు ఇదే పంథాలో వెళ్లగా ఇప్పుడు తెలుగుదేశం నేతలూ వారి దారిలోనే పోతున్నారు. ఇంకా చెప్పాలంటే ఇక్కడ రాజకీయంగా కక్షసాధింపు చర్యగానే పోతున్నారు. గత ప్రభుత్వ హయాంలో అద్దంకి, పర్చూరు, కొండపి, చీరాల నుంచి తెలుగుదేశం నుంచి ఎమ్మెల్యేలు గెలిచారు. వారిలో చీరాల ఎమ్మెల్యే కరణం బలరాం వైసిపి వైపు వెళ్లారు. ఇక ముగ్గురు ఎమ్మెల్యేలకు అధికారిక కార్యక్రమాలకూ ఆహ్వానం లేదు. వైసిపి ఇన్‌ఛార్జిలే శిలఫలకాలు వేశారు. ప్రారంభోత్సవాలు కూడా వీళ్లే చేశారు. అద్దంకిలో శిలాఫలకాలపై ఇన్‌ఛార్జి పేరు పైన ఎమ్మెల్యే పేరు ఎక్కడో కింద కనిపించకుండా వేశారనే చర్చ సాగింది. మిగతా నియోజకవర్గాల్లోనూ ఇదే తంతు సాగింది. అప్పట్లో తెలుగుదేశం ఎమ్మెల్యేలను ఏ అధికారిక కార్యక్రమాలకూ పిలవలేదు. వైసిపి ఇన్‌ఛార్జిలే అన్నీ తామై వ్యవహరించారు. ఇప్పుడు తెలుగుదేశం నుంచి దర్శి, వైపాలెం నియోజకవర్గాల్లో ఇదే జరుగుతోంది. అక్కడ ఇన్‌ఛార్జిలదే రాజ్యం. ఎమ్మెల్యేలకు ఆహ్వానాలు లేవు. స్థానిక ప్రజాప్రతినిధులకూ ఇదే పరిస్థితి. దీనిపై వాస్తవానికి రెండు పార్టీలూ అలోచించాలి. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు తెలుగుదేశం ఎమ్మెల్యే పట్ల ఎలా పోయామనే ఆలోచన చేయాలి. అప్పుడు కరెక్టుగా ఉంటే ఇప్పుడు తెలుగుదేశం నేతలపై విమర్శలు చేయవచ్చు. గతంలో ప్రోటోకాల్ తుంగలో తొక్కినందునే ఇప్పుడు తెలుగుదేశం నేతలు కూడా అదే పంథాలో పోతున్నారు. ఎవరు అధికారంలో ఉంటే వాళ్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ప్రతిపక్షంలో ఎవరుంటే వాళ్లు దీని బాధితులుగా మారుతున్నారు. అందుకు రెండు పార్టీలూ అతీతం కాదని గుర్తించాలి. అయితే ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత యంత్రాంగంపై ఉంది.

నులిపురుగుల నివారణ మాత్రలు ఇవ్వాలి

ప్రజాశక్తి-కొత్తపట్నం

ప్రతి విద్యార్థికి నులిపురుగుల నివారణ టాబ్లెట్లు మింగించాలని డాక్టర్ వైష్ణవి అన్నారు. సోమవారం మండలంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం అన్ని స్కూళ్లలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వైష్ణవి మాట్లాడుతూ నులిపురుగుల వలన పిల్లల్లో రక్తహీనత ఏర్పడి ఎదుగుదలకు ఇబ్బందులు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమ్య, దీపిక, సిహెచ్ ఓంకార్, సూపర్‌వైజర్ సులోచన, ఆశా వర్కర్స్, ఏఎన్‌ఎంలు, ఎంపిహెచ్‌పిలు పాల్గొన్నారు.

'వెలిగొండ'కు నిధులివ్వకుంటే.. మరో ఉద్యమం తప్పదు

(మొదటిపేజీ తరువాయి)

బడ్జెట్‌లో కేటాయించాలని తహశీల్దార్లకు వినతిపత్రాలు అందజేయాలన్నారు. బడ్జెట్‌లో మాత్రం వెలిగొండకు మొండిచేయి చూపిస్తే అన్ని రంగాల ప్రజలను కూడగట్టి పెద్దఎత్తున నిరంతర ఉద్యమం చేపట్టాలని, ప్రజలు కూడా సిద్ధంగా ఉండాలని కోరారు.

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి కొండారెడ్డి మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టు మొదటి సొరంగం పనులు నూరు శాతం, రెండవ సొరంగం పనులు 70 శాతం పూర్తయినట్లు చెప్పారు. అన్ని రకాల మైనర్, మేజర్ కాలువలు 2018 నాటికి పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రాజెక్టులో 80 శాతం పనులు పూర్తయ్యాయన్నారు. ప్రాజెక్టు ప్రారంభించినప్పటి నుండి ఇప్పటివరకు రూ.6 వేల కోట్లకు పైగా ఖర్చు చేయడం జరిగిందన్నారు. చివరి దశకు చేరిన ప్రాజెక్టు పూర్తి చేసేందుకు ఇక రూ.4 వేల కోట్ల ఖర్చు చేయాల్సి ఉందన్నారు. తక్కువ ఖర్చుతో నీటిని విడుదల చేసే ప్రాజెక్టుల్లో మొదటిది వెలిగొండ మాత్రమేనన్నారు. రాష్ట్రంలో వెలిగొండ, వంశధార, గండికోట వంటి తదితర ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉంచుతున్నారన్నారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును ప్రభుత్వం ముందుకు తీసుకొచ్చిందని అన్నారు. చివరి దశకు చేరిన ప్రాజెక్టులను పెండింగ్‌లో ఉంచడం... కొత్త ప్రాజెక్టు కోసం వెంపర్లాడటం సమంజసం కాదన్నారు.

సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హనీఫ్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఊస వెంకటేశ్వర్లు, పిసి కేశవరావు, కె.మాల్యాద్రి, తాండవ రంగారావు, డికెఎం రఫి, గుమ్మా బాలనాగయ్య, టి ఆవులయ్య, బి.వెంకటేశ్వర్లు, డి.తిరుపతిరెడ్డి, షేక్ అన్వర్, పి.రూబెన్, కాశయ్య, జవ్వాజి రాజు, వి రాజలక్ష్మి, డి.సారా, సిహెచ్.అంజయ్య, షేక్ నన్నేషా తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.NO 970/2023

IN

O.S.NO 374/2023

కర్నాటి ఆనంద్ రెడ్డి ...పిటిషనర్ / వాది

వర్సస్

పర్తిరెడ్డి సుబ్బారెడ్డి ...రెస్పాండెంట్ / ప్రతివాది

To,

రెస్పాండెంట్ / ప్రతివాది చిరునామా :

పర్తిరెడ్డి సుబ్బారెడ్డి, తండ్రి సుబ్బారెడ్డి,
అలియాస్ వెంకట సుబ్బారెడ్డి, హిందూ,
వ్యాపారం, వయస్సు 40 సంవత్సరాలు,
అక్షయ ఫోటో స్టూడియో, పూసలపాడు గ్రామం,
బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్ / వాది మీ నుండి పరిహారం రాగోరి పై నెంబరు పిటిషన్ దాఖలు చేసినందున, సదరు పిటిషన్‌లో మీరు పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ: 14-02-2025న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం గం: 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్షమందు సదరు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ 10-02-2025

ఇట్లు
శ్రీ పి.యన్. శేషశయనా రెడ్డి,
శ్రీ యం. రంగారెడ్డి,
పిటిషనర్/వాది పరం అడ్వకేట్స్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెంబర్:165/2015

కాటూరి వెంకట నారాయణ బాబు ...వాది

వర్సెస్

కాటూరి సుభాషిని మరియు ఇతరులు ..ప్రతివాదులు

To,

12వ ప్రతివాది : వేల్పుల కిరణ్, తండ్రి లేట్ పెద్ద నరసయ్య, వయసు 33సం, హిందూ,
నివాసం: బాప్టిస్ట్ పాలెం, పొదిలి గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా.

దావాసమను

పై నెంబర్ దావా తేదీ : 17-02-2025దిన మీ నోటీసు కొరకు వాయిదా ఉన్నది. కావున పై నెంబరు దావా యందు మీకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యడల తే: 17-02-2025దిన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేక లాయర్ గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తరువుల మేరకు)

తేది :11-02-2025
వాయిదా తేదీ:17-02-2025

ఇట్లు
ఎస్.ఎం బాషా ,
వాది తరుపు అడ్వకేట్, పొదిలి,
ప్రకాశం జిల్లా.
సెల్ :9949435269.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO 374/2023

కర్నాటి ఆనంద్ రెడ్డి ...వాది

వర్సస్

పర్తిరెడ్డి సుబ్బారెడ్డి ...ప్రతివాది

To,

ప్రతివాది చిరునామా :

పర్తిరెడ్డి సుబ్బారెడ్డి, తండ్రి సుబ్బారెడ్డి,
అలియాస్ వెంకట సుబ్బారెడ్డి, హిందూ,
వ్యాపారం, వయస్సు 40 సంవత్సరాలు,
అక్షయ ఫోటో స్టూడియో, పూసలపాడు గ్రామం,
బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది మీ నుండి పరిహారం రాగోరి పై నెంబరు దావాను దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు 14-02-2025 వ తేదీ వాయిదా వున్నది. కావున మీరు వాయిదా రోజు ఉదయం గం. 10:30 ని.లకు పై కోర్టు నందు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ 10-02-2025

ఇట్లు
శ్రీ పి.యన్. శేషశయనా రెడ్డి,
శ్రీ యం. రంగారెడ్డి,
అడ్వకేట్స్, గిద్దలూరు.

దావా సమను

(ఆర్డర్ 5, రూల్ 1 & 5)

మహారాజశ్రీ రేపల్లె ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

ఓ.యస్.నెం.153/2021

బిట్వీన్ :

పసుపులేటి పాపమ్మ ...వాది

మరియు

తొలుచూరి నాగరాజు ...ప్రతివాది

టు:

ప్రతివాది:

తొలుచూరి నాగరాజు, తండ్రి సాంబశివరావు,
వయస్సు 52 సం॥లు, వ్యాపారము,
డోర్ నెం.5-86, చినరావూరు,
తెనాలి పట్టణం మరియు మండలం,
గుంటూరు జిల్లా, తెనాలి జె.సి.జె.సి.,
తాత్కాలిక నివాసం రామాలయం దగ్గర, పల్లపట్ల
శివారు శింకపాలెం, నిజాంపట్నం మండలం,
(గుంటూరు జిల్లా) ప్రస్తుతం బాపట్ల జిల్లా,
రేపల్లె జె.సి.జె.సి.

పై నెంబరు దావాను పై కోర్టునందు వాది దాఖలు చేసుకొనగా సదరు దావాలో ప్రతివాది అయిన మీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా ది.05-03-2025కు ఉన్నది. కావున మీరు ఆ రోజు అనగా ది.05-03-2025 ఉదయం గం॥ 10-30 ని॥లకు పై తెలిపిన కోర్టులో మీరు కాని లేదా న్యాయవాది ద్వారా కాని హాజరై మీ అక్షేపణలు తెలియజేయవలెను. లేనియెడల సదరు దావా మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ గౌరవ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేదీ: 05-03-2025

బొర్రా వెంకటేశ్వరరావు.
వాది తరుపు న్యాయవాది.
రేపల్లె.

CONVERSION OF RELIGION

I, Vesapogu Dinaraju, S/o Chinna Subbaiah, aged 29 years, R/o H.No. 7-72, Puchakayalapalli, Peddaraveedu, Prakasam District, A.P., have converted from Scheduled Caste Hindu to Christianity through baptism and will continue to be known as Vesapogu Dinaraju.

Sd/-
Vesapogu Dinaraju

IN THE COURT OF THE HON'BLE XXVII ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: SECUNDERABAD

O.P.No. 216 OF 2024

Between:

G. Rajini and others ...Petitioners

AND

P. Anil and another ...Respondents

To,

R-1: P. Anil, S/o. P. Sudhararao, Aged: 24 years, Occ: Driver, R/o. H.No. 1-7, Vemparla Addanki, Bapatla District, Andhra Pradesh State.

NOTICE

Please take notice that the above Petitioners have filed the above O.P. for compensation against you and Respondent No. 2. Several times notices was issued to you through court and R.P. but you have failed to receive the same. The case is posted on the day of **11-04-2025** for your appearance, on that day you have to appear either personally or through your counsel at 10.30 a.m. otherwise the matter will be decided in your absence.

(BY THE ORDER OF THE COURT)

Sd/- L.R.PRAKASH,
C.D.ARUNA,
H. SHARON, Advocates,
H.No. 10-308/A/2, Vasanthapuri Colony, Malkajgiri, Hyderabad.
Cell: 9866611022

IN THE COURT OF THE HON'BLE XXVII ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: SECUNDERABAD

O.P.No. 357 OF 2024

Between:

K. Dhanalakshmi and others ...Petitioners

AND

B. Anil and Others ...Respondents

To,

R-1: B. Anil, S/o. Sudhakar Rao, Aged: 41 years, Occ: Driver, R/o. Reddy Alem Perala, Chirala Mandal, Prakasham District, Andhra Pradesh State-523155.

R-2: K. Venkata Subba Rao, S/o. Chinna Venkaiah, Aged: Major, Occ: Owner, R/o. H.No. 3-20-65A, Jahavar Nagar, Perala, Chirala, Bapatla, Andhra Pradesh State.

NOTICE

Please take notice that the above Petitioners have filed the above O.P. for compensation against you and R3. Several times notices was issued to you through court and R.P. but you have failed to receive the same. The case is posted on the day of **28-03-2025** for your appearance, on that day you have to appear either personally or through your counsel at 10.30 a.m. otherwise the matter will be decided in your absence.

(BY THE ORDER OF THE COURT)

Sd/- L.R.PRAKASH,
C.D.ARUNA,
H. SHARON, Advocates,
H.No. 10-308/A/2, Vasanthapuri Colony, Malkajgiri, Hyderabad.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO 128/2024

కొమరోలు ప్రసాద్ ...వాది

వర్సస్

చందలూరి మహేష్ ...ప్రతివాది

To,

ప్రతివాది చిరునామా :

చందలూరి మహేష్, తండ్రి బాల గురప్ప,
డోర్ నెం 8-57, మొట్టుపల్లి గ్రామం,
కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది మీ నుండి పరిహారం రాగోరి పై నెంబరు దావాను దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు 11-02-2025 వ తేదీ వాయిదా వున్నది. కావున మీరు వాయిదా రోజు ఉదయం గం. 10:30 ని.లకు పై కోర్టు నందు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
శ్రీ పి.యన్. శేషశయనా రెడ్డి,
శ్రీ యం. రంగారెడ్డి,
అడ్వకేట్స్, గిద్దలూరు.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. నెంబర్:22/2024

కాలువ దుర్గారావు ...వాది

వర్సెస్

షేక్ ఖాదర్ షరీఫ్ ...ప్రతివాది

To,

షేక్ ఖాదర్ షరీఫ్, తండ్రి అబ్దుల్ ఖాదర్,
వయసు 49సం, ముస్లిం, ఏపీ సీపీడీసీఎల్ ఉద్యోగి,
నివాసం: రెండవ వార్డు, ఒంగోలు బస్టాండు, కనిగిరి గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా.

దావాసమను

పై నెంబర్ దావా తేదీ : 28-02-2025దిన మీ నోటీసు కొరకు వాయిదా ఉన్నది. కావున పై నెంబరు దావా యందు మీకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యడల తే: 28-02-2025దిన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేక లాయర్ గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తరువుల మేరకు)

తేది :11-02-2025
వాయిదా తేదీ:28-02-2025

ఇట్లు
ఎస్.ఎం బాషా,
వాది తరుపు అడ్వకేట్, పొదిలి,
ప్రకాశం జిల్లా.
సెల్ : 9949435269.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.NO 64/2017

IN

O.S.NO 151/2012

కాకర్ల శ్రీనివాసులు ...డి.హెచ్.ఆర్

వర్సస్

వీరరాజుల రాజేశ్వరరావు ...జె.డి.ఆర్

To,

జె.డి.ఆర్ చిరునామా :

వీరరాజుల రాజేశ్వరరావు తండ్రి మూర్తయ్య,
హిందూ, రిటైర్డ్ ఆర్మీ,
వయస్సు సుమారు 45 సంవత్సరాలు,
8వ వార్డు, నియర్ హెడ్ పోస్ట్ ఆఫీస్,
గిద్దలూరు పట్టణం మరియు మండలం,
ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు అమలు అర్జీలోని డిక్రీహోల్డర్ నీ తాలూకు షెడ్యూలు ఇంటిని జప్తు చేయగోరుచూ అమలు అర్జీని దాఖలు చేసినందున, సదరు అమలు అర్జీలో నీవు పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 14-02-2025వ తేదీ యున్నది. నీవు వాయిదా రోజు ఉదయం 10-30 నిమిషాలకు నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీ పరోక్షమందు సదరు అమలు అర్జీని విమర్శించి తీర్మానించబడును.

// పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ 10-02-2025

ఇట్లు
శ్రీ పి.యన్. శేషశయనా రెడ్డి.
శ్రీ యం. రంగారెడ్డి.
డి.హెచ్.ఆర్ తరుపు అడ్వకేట్స్,
గిద్దలూరు.

ప్రజాశక్తి
మంగళవారం 11 ఫిబ్రవరి 2025

సీనియర్ న్యాయవాది నాగభూషణం మృతి

ప్రజాశక్తి-వేటపాలెం

నాగభూషణం (ఫైల్)

ప్రముఖ సీనియర్ న్యాయవాది కొణికి నాగభూషణం (94) వయోభారంతో సోమవారం తెల్లవారుజామున కన్నుమూశారు. ఉమ్మడి గుంటూరు జిల్లాగా ఉన్న సమయంలోనే ఆయన స్థానికంగా న్యాయవాది వృత్తిని చేపట్టి అందరి తలలో నాలుకలా ఉండేవారు. 216 జాతీయ రహదారి నిర్మాణ సమయంలో చీరాల పరిసర ప్రాంతం ప్రజల సీలింగ్ ల్యాండ్‌కు పరిహారం అందజేయాలని న్యాయస్థానంలో పోరాటం చేశారు. దాదాపు 65 సంవత్సరాలు పాటు న్యాయవాద వృత్తిలో కొనసాగారు. బాపట్ల చీరాల బార్ కౌన్సిలర్‌గా పని చేశారు. పలువురు న్యాయవాదులు నాగభూషణం భౌతిక కాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. నాగభూషణంకి ముగ్గురు కుమారులలో ఇద్దరు న్యాయవాద వత్తులోని స్థిరపడి ఉన్నారు. ప్రముఖ న్యాయవాదులు పోతిని వెంకటాద్రి సాయికుమార్, గొల్లపూడి సీతారాం, వెంకట సుబ్బారావు, నున్న శివప్రసాద్ తదితరులు నాగభూషణం భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

పిడిఎఫ్ అభ్యర్థికి జన నీరాజనం

(మొదటిపేజీ తరువాయి)

ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ మాట్లాడారు. ర్యాలీ అనంతరం ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మీడియాతో మాట్లాడుతూ క్షేత్ర స్థాయి ప్రచారంలో ఓటర్ల నుండి మంచి స్పందన వస్తోందని అన్నారు. సభలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మి, అవాజ్ రాష్ట్ర కార్యదర్శి చిష్టీ, ప్రైవేటు టీచర్స్, లెక్చరర్స్, ప్రొఫెసర్స్ అసోసియేషన్ నాయకులు నాగయ్య, ఐలు జాతీయ నాయకులు నర్రా శ్రీనివాసరావు, జిల్లా నాయకులు రమేష్, మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ నాయకులు కుమార్, జెవివి రాష్ట్ర కార్యదర్శి కుర్రా రామారావు, డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు రామన్న, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్న కుమార్, ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు రవిశంకర్, ఏఐటియుసి నగర అధ్యక్షులు అంజిబాబు, యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎ.ఎన్.కుసుమ కుమారి, రాష్ట్ర కార్యదర్శులు ఎస్‌పి మనోహరకుమార్, కె ఎ ఉమామహేశ్వరరావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖర్‌రావు, ఎం.కళాధర్, పల్నాడు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె శ్రీనివాసరెడ్డి, ఎం మోహనరావు, బాపట్ల జిల్లా అధ్యక్ష్య కార్యదర్శులు ఎ శ్రీనివాసరావు, కె వినయ్‌కుమార్, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె శ్రీనివాసరావు, ఎ సుందరయ్య, కృష్ణాజిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎండి షౌకత్ హుస్సేన్, బి కనకారావు, ఏలూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్ ముస్తాఫా ఆలి, ఆర్ రవికుమార్, వివిధ సంఘాల నాయకులు పాల్గొని మద్దతు ప్రకటించారు.

భారీ ర్యాలీ..

నామినేషన్ సందర్భంగా నగరంలో భారీ ర్యాలీ చేపట్టారు. అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావు, పిడిఎఫ్ మాజీ ఫ్లోర్ లీడర్ వి.బాలసుబ్రహ్మణ్యం, ఎమ్మెల్సీలు ఐ.వెంకటేశ్వర రావు, బి.గోపిమూర్తి, మాజీ ఎమ్మెల్సీ బి.నాగేశ్వరరావు తదితరులు ర్యాలీలో అగ్రభాగాన నడవగా, వేలాది మంది కార్యకర్తలు జెండాలు చేతబూని ర్యాలీలో నడిచారు. డప్పు దరువులకు కార్యకర్తలు నృత్యాలు చేశారు. కెఎస్‌ను గెలిపించాలంటూ దారి పొడవునా నినాదాలతో హోరెత్తింది. మార్గ మధ్యలో పలు సంఘాల నాయకులు పూలు, మాలలతో స్వాగతం పలికి మద్దతు ప్రకటించారు.

రైతులందరికీ గుర్తింపు కార్డులు

ప్రజాశక్తి-టంగుటూరు

వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజేషన్ చేయుటకు కేంద్ర ప్రభుత్వం రైతులకు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ఆధార్ కార్డు తరహాలో రైతులకు అందించనుందని జరుగుమల్లి వ్యవసాయాధికారి డి.యుగంధరరెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ పొలం ఉన్న ప్రతి రైతు ప్రభుత్వ పథకాలు, రాయితీలు పొందాలంటే ఈ 11 అంకెల విశిష్ట సంఖ్య నమోదు (ఫార్మర్ రిజిస్ట్రీ) తప్పనిసరిగా నమోదు చేపించుకోవాలన్నారు. రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్ట్రీ పోర్టల్‌లో నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకు కేటాయించబడే ప్రత్యేక గుర్తింపు సంఖ్య అన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే వివిధ సబ్సిడీలు, పంటల బీమా వంటి ప్రయోజనాలు పొందవచ్చున్నారు. ప్రభుత్వం అందించే పథకాలు నిరవధికంగా పొందేందుకు ఈ సంఖ్య ఉపయోగపడుతుందని తెలిపారు.

అధ్వానంగా ఎంపీడీవో కార్యాలయం

చెత్తాచెదారంతో నిండిన పరిసరాలు

దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

కనిపించని పారిశుధ్య చర్యలు

ప్రజాశక్తి-కొండపి

కొండపిలోని మండల పరిషత్ కార్యాలయం చుట్టూ చెత్తాచెదారం చేరి అపరిశుభ్రంగా మారింది. నిత్యం అధికారులు విధులు నిర్వహించే ఈ కార్యాలయం వద్దే అపరిశుభ్రత నెలకొంటే గ్రామాలలో ఏ మేరకు పారిశుధ్య పనులు చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వం ప్రతి ప్రభుత్వ కార్యాలయాలలో వారానికి ఒకరోజు పారిశుధ్య పనులు చేపట్టాలని సూచించినప్పటికీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అక్కడక్కడ మాత్రమే తూతూ

కార్యాలయం సమీపంలో నిలిచి ఉన్న మురికి నీరు

మండల పరిషత్ కార్యాలయం పక్కన ఉన్నచెత్త

మంత్రంగా పారిశుధ్య పనులు చేసి మమ అనిపిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. మండల అభివృద్ధి అధికారి కార్యాలయం చుట్టూ చెత్తా చెదారం, చిత్తు కాగితాలు, అన్నం తిన్న ప్యాకెట్లతో పేరుకుపోయి పరిసరాలు అధ్వానంగా ఉన్నాయి. కుళాయి సక్రమంగా లేనికారణంగా నిత్యం నీరు కారుతుండటంతో మురుగు ఏర్పడి దుర్గందం వెదజల్లుతోంది. దీంతో కార్యాలయానికి వచ్చే ప్రజలు దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు ముందు తమ కార్యాలయాన్ని చుట్టూ పారిశుధ్య పనులు చేపట్టాలని కార్యాలయానికి వచ్చిన ప్రజలు కోరుతున్నారు. మండల అభివృద్ధి అధికారి గ్రామాలలో పారిశుధ్య పనులు గురించి పంచాయతీ కార్యదర్శులకు చెప్పి చేయించాల్సి ఉంది కానీ తమ కార్యాలయం కిటికీ పక్కలనే అపరిశుభ్రతను తొలగించుకోలేకపోతే పంచాయతీ సిబ్బంది చేత ఏ విధంగా పారిశుధ్య పనులు చేపిస్తారని ప్రజలు చర్చించుకుంటున్నారు.

వృద్ధురాలి హత్య కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి-రేపల్లె

రేపల్లెలో జరిగిన వృద్ధురాలు పసుపులేటి సరస్వతి హత్య కేసులోని నిందితుడు సరస్వతి మనవడిని అరెస్టు చేసినట్లు రేపల్లె పట్టణ సిఐ ఏ.మల్లికార్జునరావు తెలిపారు. చెడు వ్యసనాలకు బానిసై మద్యం బాగా తాగి మృతురాలి ఇంటికి వెళ్లి ఆమెతో ఘర్షణ పడి అక్కడే ఉన్న కూరగాయలు కోసే చాకుతో ఆమె గొంతు కోసి ఇంటిలో ఉన్న డబ్బులు తీసుకుని బాలుడు పరార్ అయినట్లు సిఐ తెలిపారు. కేసును 24 గంటల్లో చేధించడమే కాకుండా నిందితుడి నుంచి నగదు, చాకు స్వాధీనం చేసుకున్నారు. కేసును చేధించడంలో ప్రతిభ కనబరిచిన సీఐ మల్లికార్జునరావు, ఎస్ఐ రాజశేఖర్, హెడ్ కానిస్టేబుల్ సోమశేఖర్, పోతురాజు, కానిస్టేబుల్ పూర్ణచంద్రరావు, బుజ్జిరాజులను జిల్లా ఎస్పీ తుషార్ డుడీ అభినందించారు.

గుండెపోటుతో అంగన్‌వాడీ కార్యకర్త మృతి

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

గొర్రెపాటి శివ(ఫైల్)

గుండెపోటుతో అంగన్‌వాడీ కార్యకర్త మృతి చెందిన ఘటన మండల పరిధిలోని కోలలపూడి గ్రామంలో చోటుచేసుకుంది. సూపర్‌వైజర్ పద్మ తెలిపిన వివరాల ప్రకారం.. కోలలపూడి ఎస్సీ కాలనీ-2 అంగన్‌వాడీ కేంద్రంలో కార్యకర్తగా విధులు నిర్వహిస్తున్న గొర్రెపాటి శివ(45) విధి నిర్వహణలో ఉండగా గుండెపోటు రావడంతో స్థానిక వైద్యులు చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం విజయవాడ లోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెంది నట్లు తెలిపారు. శివ మృతి పట్ల పర్చూరు సిడిపిఓ గాదె సుభద్ర, సూపర్‌వైజర్ పద్మ, ప్రాజెక్ట్ లీడర్ రాణి, శివ మృతదేహాన్ని సందర్శించి కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. మట్టి ఖర్చుల నిమిత్తం సీడీపీవో పంపిన రూ.15 వేలను భర్త సుధాకర్‌కి సూపర్‌వైజర్ పద్మ అందజేశారు.

అర్చకుడిపై దాడి ఉగ్రవాద చర్య

ప్రజాశక్తి-పర్చూరు

చిలుకూరు శ్రీ బాలాజీ దేవస్థానం అర్చకుడు రంగరాజన్‌పై దాడి ఉగ్రవాద చర్య అని అర్చక సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా నాయకులు మండిపడ్డారు. సోమవారం చీరాలలో జరిగిన సమావేశంలో అర్చక సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి వాసుదేవ సంపత్ కుమార్ ఆచార్యులు, కోశాధికారి వేదాంతం కిరణ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. రంగరాజన్‌ని హింసించి వీడియోలు చేసి సోషల్ మీడియాలో పెట్టడం ఉగ్రవాదాన్ని తలపిస్తోందన్నారు. వీర రాఘవ రెడ్డిని అదుపులోకి తీసుకున్న తెలంగాణ పోలీసులు అనుచరులను కూడా అరెస్టు చేయాలన్నారు.

గైనకాలజిస్ట్‌గా డాక్టర్ కుంభ నాగమణి

ప్రజాశక్తి-కొండపి

కుంభ నాగమణి

కొండపి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గైనకాలజిస్ట్‌గా డాక్టర్ కుంభ నాగమణి నియమితులయ్యారు. కొండపి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో రోగులకు అందుబాటులో ఉండేందుకు గైనకాలజిస్ట్ డాక్టర్ని నియమించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగమణి మాట్లాడుతూ కొండేపి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు వచ్చేందుకు కృషి చేసిన మంత్రి స్వామికి, ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

ప్రజాశక్తి-కొండపి: గురుకుల పాఠశాలలో 2025-26 ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి, ఇంట ర్మీడియట్ మొదటి సంవత్సరానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఏప్రిల్ 6న నిర్వహించే రాత పరీక్షలో వచ్చిన ఫలితాలు ఆధారంగా గురుకులంలో ప్రవేశాలు కల్పించనున్నట్లు ఆమె తెలిపారు.

12న ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-కొండపి: ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో ఈనెల 12న బుధవారం ఉచిత వైద్య రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు కందుకూర్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు కేసిహెచ్ నాగయ్య, డి.మనోహర్ తెలిపారు. సోమవారం కొండపిలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో వారు మాట్లాడారు. ఈ ప్లాటినం జూబ్లీ ఉత్సవాల్లో కందుకూర్ డివిజన్ పరిధిలోని కందుకూరు టౌన్,కందుకూరు రూరల్, కొండపి, సింగరాయకొండ సబ్ డివిజన్‌లోని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యవర్గ సభ్యులు వి.మనీష్ బాబు, బషీర్ అహ్మద్, ఏవి రమణారెడ్డి వై.ఏకో నారాయణ, పి.సతీష్ కుమార్, ప్రాంతీయ కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ డివి, కిషోర్, ఈ.సుధాకర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదంలో మతి చెందిన యువకుడు

ఆగి వున్న లారీని ఢీకొన్న బైక్

యువకుడు మృతి

ప్రజాశక్తి-శింగరాయకొండ

వంశీకృష్ణ(ఫైల్)

ఆగి వున్న లారీని బైక్ ఢీకొన్న ఘటనలో యువకుడు మృతి చెందిన సంఘటన శింగరాయకొండ జాతీయ రహదారి పరిధిలోని కలికివాయ ఫ్లైఓవర్ బ్రిడ్జి దగ్గర ఆదివారం అర్ధరాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. శింగరాయకొండ గ్రామపంచాయతీ పరిధిలోని బాలాజీ నగర్‌కు చెందిన కూరపాటి వంశీకృష్ణ (23) జరుగుమల్లి మండలంలోని కె.బిట్రగుంట వద్ద గల పాల కేంద్రంలో షిఫ్ట్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో విధులకు ఆదివారం అర్ధరాత్రి విధులకు వెళ్తుండగా ఒంగోలు వైపుకు వెళ్తూ కంటైనర్ లారీ రెండు టైర్లు పగిలిపోవడంతో నిలిపి ఉన్న లారీని ఢీకొట్టాడు. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. హైవే పోలీసులతో పాటు స్థానిక పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి కుటుంబ సభ్యులకు సమాచారం తెలియజేశారు. మృతదేహాన్ని కందుకూరు ఏరియా వైద్యశాలకు తరలించి ఎస్ఐ బి.మహేంద్ర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. యువకుడు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు తల్లడిల్లిపోతున్నారు. వంశీకృష్ణ తల్లి నాగమణి ఎన్జీవో సంస్థలో పని చేస్తోంది. ఒక్కగానొక్క కుమారుడు కావడంతో గారాబంగా పెంచుకుంటోంది. రోడ్డు ప్రమాదంలో కుమారుడు మృతి చెందడంతో ఆ తల్లి తల్లడిల్లిపోయింది.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-కొండపి

మద్యం తాగడం మానుకోవాలని కుటుంబ సభ్యులు మందలించడంతో మనస్తాపం చెందిన వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని చినవెంకన్నపాలెంలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్ఐ ప్రేమ్ కుమార్ తెలిపిన వివరాల మేరకు.. చినవెంకన్నపాలెం గ్రామానికి చెందిన కట్టా విజయకుమార్ మద్యం తాగుతుండగా కుటుంబ సభ్యులు మందలించారు. దీంతో మనస్తాపం చెందిన విజయకుమార్ ఇంట్లో కిటికీకి ఉరేసుకొని మృతి చెందాడు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేశారు.

పూర్తిగా కాలిపోయిన గుడిసె

గ్యాస్ సిలిండర్ పేలి గుడిసె దగ్ధం

అర్ధవీడు-ప్రజాశక్తి

అర్ధవీడు మండలంలోని పాపినేనిపల్లిలో గ్యాస్ సిలిండర్ పేలడంతో గుడిసె కాలిపోయింది. గ్రామానికి చెందిన మిరియమ్మ అనే మహిళ పూరి గుడిసెలో ఉంటూ జీవనం సాగిస్తుంది. సోమవారం రోజు వారీ పనుల నిమిత్తం వేరే గ్రామానికి పనికి వెళ్లింది. ఆ పూరి గుడిసెలో గ్యాస్ సిలిండర్ పేలి ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఇంట్లో ఉన్న సామగ్రి అగ్నికి ఆహుతి అయ్యింది. చుట్టుపక్కల ఉన్నవారు ఫైర్ స్టేషన్‌కు ఫోన్ చేయగా సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. దాదాపు రూ.2 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్టు ఇంటి యజమాని మిరియమ్మ తెలిపారు.

విజేతలను అభినందిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

విజేతలకు అభినందనలు

ప్రజాశక్తి - చీరాల

విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలోనూ ముందుండాలని ఎమ్మెల్యే ఎంఎం.కొండయ్య తెలిపారు. ఏపీ యూత్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ తైక్వాండో మెమోరోరియల్ ట్రోఫీలో చీరాల క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పతకాలు సాధించారు. స్వర్ణం 7 , రజిత 13 , కాంస్య 13 పతకాలు సాధించారు. పతకాలు సాధించిన విజేతలను ఎమ్మెల్యే సోమవారం అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన కోచ్ లు సయ్యద్ సలావుద్దీన్,వెంకట ప్రసాద్, ప్రశాంత్ బాబును అభినందించారు.

చిత్రకారుల సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాసరావు

ప్రజాశక్తి - చీరాల

శ్రీనివాసరావు

ఉమ్మడి ప్రకాశం జిల్లా చిత్రకారుల సంఘం అధ్యక్షుడిగా మణి యాడ్స్ అధినేత శ్రీనివాస రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక కార్యాలయంలో తేజస్వి ఆర్ట్స్ అధినేత పద్మారావు అధ్యక్షతన నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్రీనివాసరావు, మరో ఏడుగురిని సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు బి.త్యాగరాజు, లాం వర్ధనరావు, వినుకొండ అధ్యక్షులు జస్టిస్, ప్రకాశం,బాపట్ల జిల్లాల చిత్రకారులు ు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి- చెరుకుపల్లి

చెరుకుపల్లి ప్రెస్ క్లబ్ మండల నూతన అధ్యక్షుడిగా ఒ.చంద్రశేఖర్ రెడ్డి ఎన్నికయ్యారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా మంచాల విజయ్ కిషోర్, ప్రధాన కార్యదర్శిగా తలాడి శేషగిరిరావు, కోశాధికారిగా బడుగు నాగరాజు, ఉపాధ్యక్షుడిగా వీరంకి రామకష్ణ, ఉప కార్యదర్శిగా వంగర నాగరాజు , సభ్యులుగా వేదాంతం సూరిబాబు , మన్నే అశోక్ వర్ధన్, నాగుల పున్నారావు ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీ తహశీల్దారును కలిసి వార్తల సేకరణలో విలేకర్ల ఎందుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.

గంగరాజును అభినందిస్తున్న నాయకులు

బీసీ సంక్షేమ సంఘం జిల్లా యువజన అధ్యక్షుడిగా పచ్చపట్ల

ప్రజాశక్తి - నిజాంపట్నం

బీసీ సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా యువజన అధ్యక్షుడిగా పచ్చపట్ల గంగరాజు నియమితులయ్యారు. ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు, జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మరి క్రాంతి కుమార్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంతరావు సోమవారం ప్రకటించారు. గంగరాజు ఈ నెల 13న జడ్‌పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య అధ్యక్షతన ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు బీసీ సంక్షేమ సంఘం నాయకులు తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా యువజన అధ్యక్షుడిగా నియమితులైన పచ్చపట్ల గంగరాజును జడ్‌పిటిసి నర్రా సుబ్బయ్య ప్రత్యేకంగా అభినందించారు.

విష ప్రభావం కలిగిన

వడ్లు తిని 35 గొర్రెలు మృతి

- చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న మరో 35 గొర్రెలు

ప్రజాశక్తి- బాపట్ల

బాధిత గొర్రెల పెంపకం దారులను పరామర్శిస్తున్న నాయకులు

విషప్రభావం కలిగిన వడ్లు తిని 35 గొర్రెలు మృతి చెందాయి. మరో ముప్పై గొర్రెలు చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాయి. ఈ ఘటన బాపట్ల మండలం నరసాయపాలెం గ్రామ శివారులో సోమవారం చోటు చేసుకుంది. చీరాల మండలం గవినివారిపాలెం గ్రామానికి చెందిన గొర్రెల పెంపకం దారులకు చెందిన గొర్రెలు ఈ ఘటనలో మృతిచెందాయి. మృతిచెందిన గొర్రెలను ఆంధ్రప్రదేశ్ గొర్రెలు మేకలు పెంపకం దారుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి తోట తిరుపతిరావు సోమవారం పరిశీలించారు. బాధిత గొర్రెల పెంపకం దారులను పరామర్శించారు. ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ చీరాల మండలం గవినివారిపాలెం ప్రాంతంలో మేత దొరక్క పోవడంతో మూగజీవాలను బాపట్ల మండలం నరసాయపాలెం శివారు ప్రాంత పొలాలకు తోలుకెళ్లినట్లు తెలిపారు. అయితే వరి కోతలపై ముందుకు పంటపై మందులు పిచికారీ చేసినట్లు తెలిపారు. కోతల అనంతరం పొలంలో రాలిన పడిన వడ్ల గింజలను గొర్రెలు తిన్నట్లు తెలిపారు. మందు ప్రభావం ఉన్న వడ్ల గింజలు తిన్న గొర్రెలు అవస్థతకు గురైనట్లు పేర్కొన్నారు. కొదిస్సేపటిలోనే 35 గొర్రెలు మతి చెందినట్లు తెలిపారు. మరో ముప్పై గొర్రెలు చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నట్లు తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న గొర్రెలకు సరైన వైద్య సౌకర్యం అందడం లేదన్నారు. బాధిత రైతులు స్థానిక వైద్యాధికారిని సంప్రదించినప్పటికీ ప్రయోజనం లేదన్నారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారితో మాట్లాడిన తర్వాత యంత్రాంగం కదిలి గొర్రెలకు వైద్య సహాయక చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. చనిపోయిన ఒకొక్క గొర్రెకు ఆయన రూ.10వేలు, అనారోగ్యం పాలైన జీవానికి రూ.5వేల వంతున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధిత పశుపోషకులను పరామర్శించిన వారిలో సంఘ జిల్లా కార్యదర్శి బుర్రి ఆంజనేయులు, నాయకులు మసనం వెంకటేశ్వర్లు, చేతి వత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ పి. కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలని ధర్నా

ప్రజాశక్తి - చీరాల

ర్యాలీ నిర్వహిస్తున్న పేదలు

ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల శామ్యూల్, మేడా వెంక్రటావు కోరారు. పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయంచాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో ఇళ్ళ స్థలాలు లేని పేద మహిళలు సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్‌లకు వేల ఎకరాల ప్రభుత్వ భూమిని ఇస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పేదలకు ఇవ్వడానికి భూములు దొరకట్లేదా అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల నెరవేర్చాలన్నారు. పట్టణంలో రెండు సెంట్లు,పల్లెల్లో మూడు సెంట్ల చొప్పున స్థలం పేదలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. రికార్డులలో పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసేందుకు జీఓ ఇచ్చారని, వాస్తవంగా ప్రజలకు సెంటు స్థలం కేటాయించలేదని అన్నారు. ఇప్పటికైనా ఇళ్ళు లేని పేదలకు ప్రభుత్వం తక్షణమే స్పందించి ఇంటి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈపురుపాలెంలో నూతనంగా నిర్మిస్తున్న హైవే కోసం ఇళ్ళు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించి, ఇంటి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. సిపిఐ చీరాల నియోజక వర్గ కార్యదర్శి చిరుమల ప్రకాష్ మాట్లాడుతూ కార్పొరేట్లకు వేల ఎకరాలు కేటాయిస్తున్న ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో అలసత్వం వహించడం సరికాదన్నారు. అనంతరం ఆర్‌డిఒ చంద్ర శేఖర్ నాయుడుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ చంద్ర శేఖర్ నాయుడు మాట్లాడుతూ ఇంటి స్థలం కేటాయించాలని కోరుతూ పేదలు ఇచ్చిన అర్జీలను పరిశీలించి సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వానికి నివేదికలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి చీరాల నియోజకవర్గ అధ్యక్షుడు ఆచ్యుతుని బాబూరావు, కార్యదర్శి బాసి పైడయ్య, సిపిఐ చీరాల పట్టణ కార్యదర్శి సైకం రాజశేఖర్, మండల కార్యదర్శి కోలా వీరాంజనేయులు, దేవతోటి నాగేశ్వరరావు, పున్నారావు,సురాడ శాంతి, రూతమ్మ, కుప్పాల ఆదిలక్ష్మి, పొదిలి రమణ, అన్నం వెంకాయమ్మ, ఇందిరా రాణి, ఉష తదితరులు పాల్గొన్నారు.

చందుకు నంది అవార్డు

ప్రజాశక్తి- మార్టూరు

మార్టూరులోని అమ్మ అనాధ ఆశ్రమ నిర్వాహకులు గుంటుపల్లి చందుకు అరుదైన పురస్కారం దక్కింది. చందు సేవలను గుర్తించిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నిర్వాహకులు నంది అవార్డును అందజేశారు. హైదరాబాదులోని ఎన్‌టిఆర్ ఆడిటోరియంల్ ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో చందుకు నంది అవార్డు అందజేసి సన్మానించారు. మోర్డు సంస్థ అధ్యక్షులు శ్రీనివాస్, వంశీ టీవీ అధినేత వంశీకష్ణచేతుల మీదుగా చందుకు అవార్డు అందజేశారు. అవార్డు అందుకున్న గుంటుపల్లి చందును పలువురు ప్రముఖులు అభినందించారు.

రీసర్వేను పరిశీలించిన జేసీ

ప్రజాశక్తి - చెరుకుపల్లి

భూముల రీ సర్వే కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ సూచించారు. మండల పరిధిలోనినడింపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న భూముల రీసర్వేను సోమవారం జేసీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలన్నారు. రీసర్వేపై అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రేపల్లె ఆర్‌డిఒ రామలక్ష్మి, జిల్లా సర్వేయర్ శ్రీనివాసులు, తహశీల్దారు పద్మావతి, వివిధ శాఖల అధికారులు, గ్రామరైతులు తదిరులు పాల్గొన్నారు.

బబ్బేపల్లి కొండ ప్రాంతం పరిశీలన

ప్రజాశక్తి- మార్టూరు

రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

బాపట్ల జిల్లా అటవీ,రెవెన్యూ శాఖల మధ్య బబ్బెపల్లి కొండ ప్రాంత విషయంలో గత కొంతకాలంగా వివాదం నడుస్తోంది. అందులో భాగంగా బబ్బెపల్లి కొండ ప్రాంతాన్ని జిల్లా రెవెన్యూ, అటవీ, మైనింగ్ అధికారులు సోమవారం పరిశీలించారు.. బాపట్ల ఆర్‌డిఒ గ్లోరియా తెలిపిన వివరాల ప్రకారం... మార్టూరు మండలం బబ్బేపల్లి కొండ ప్రాంతమైన సర్వేనెంబర్ 387/ సి 11 లోని 357. 27 ఎకరాల భూమి తమ శాఖకు చెందిందంటూ అటవీ, రెవెన్యూ అధికారుల మధ్య వివాదం నడుస్తోంది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ వెంకట మురళి మేరకు మూడు శాఖల అధికారులు కొండ ప్రాంతాన్ని పరిశీలించినట్లు ఆర్‌డిఒ తెలిపారు. నివేదికను జిల్లా కలెక్టర్‌కు పంపనన్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ అధికారి ఎల్.భీమన్న, వేటపాలెం, కూకట్ల పల్లి ఫారెస్ట్ అధికారులు వెంకటేశ్వర్లు, రమేష్, తహశీల్దారు ప్రశాంతి, మైనింగ్ సర్వే సిబ్బంది, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

'సెయింట్ ఆన్స్'లో గెస్ట్ లెక్చర్

ప్రజాశక్తి-వేటపాలెం

మాట్లాడుతున్న కిరణ్‌కుమార్

స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో ఇన్వర్టర్స్‌పై శనివారం గెస్ట్‌లెక్చర్ నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకష్ణారావు కరస్పాండెంట్ ఎస్. లక్ష్మణరావు సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ (ఇఇఇ) విభాగ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు కళాశాల పిన్సిపల్ కె. జగదీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా అమరావతిలోని ఎస్‌ఆర్‌ఎం యూనివర్శిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎన్. కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ఆధునిక వెహికల్స్ రంగంలో ఎలక్ట్రికల్ వెహికల్స్ ఛార్జింగ్‌లో మల్టీలెవల్ ఇన్వర్టర్స్‌కు ఎంతో ప్రాముఖ్యత ఉన్నట్లు తెలిపారు. ఎలక్ట్రికల్ వెహికల్స్‌పై అవగాహన కల్పించి ఎలక్ట్రికల్ వెహికల్స్ కోసం ఉపయోగించే మల్టీలెవల్ ఇన్వర్టర్స్ గురించి వివరించారు. ఎలక్ట్రికల్ మోటర్ వెహికల్స్‌పై అవగాహన పెంపొందించుకోవడం వల్ల మంచి ఉద్యోగాలు పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఇఒ విభాగాధిపతి ఎస్‌విడి.అనిల్ కుమార్, ఇఇఇ ఇంజినీరింగ్ విభాగం అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

కొలచనకోటలో తాగునీటి అవస్థలు

శిథిలావస్థలో ఓవర్‌హెడ్ ట్యాంకు

ప్రారంభం కాని కొత్త ట్యాంకు నిర్మాణ పనులు

ప్రజాశక్తి-మద్దిపాడు

ఎప్పుడో ఏళ్ల క్రితం కట్టిన ఓవర్ హెడ్ ట్యాంక్ శిథిలా వస్థకు చేరడంతో ఆ గ్రామానికి నీళ్ల కష్టాలు మొదల య్యాయి. నూతనంగా ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టి గ్రామస్తుల నీటి కష్టాలు తీర్చాలని సర్పంచి ముం దుగానే ప్రణాళికను సిద్ధం చేసినా అందుకోసం అధికార లు చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయింది. ఏడాది నుంచి నూతన ట్యాంక్ నిర్మాణం ఎప్పుడు చేపడతారా అని గ్రామస్తులు ఆశగా ఎదురు చూస్తున్నారు.

మండల పరిధిలోని కొలచనకోట గ్రామంలో 2 వేలకు పైగా జనాభా ఉంటారు. పెరుగుతున్న జనాభాకు అను గుణంగా నీటి అవసరాలు కూడా పెరిగాయి. గ్రామంలో మొత్తం 150కు పైగానే వాటర్ కనెక్షన్స్ ఉన్నాయి. ప్రస్తు తం ఉన్న ఓవర్ హెడ్ ట్యాంక్ శిథిలావస్థకు చేరడంతో ట్యాంక్‌ను పూర్తిగా నింపడం లేదు. దీంతో గ్రామం మొత్తం నీళ్ల సరఫరా చేయాలంటే

శిథిలమైన ఓవర్ హెడ్ ట్యాంకు

మూడు రోజుల సమయం పడుతోంది. ఈలోపు మోటార్ల సమస్యలో, పైపులు లీకేజు కావడంతో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడి రోజుల సమయం గడుస్తుంది. దీంతో నీటి కష్టాలను గ్రామస్తులు ఎదుర్కొంటున్నారు. పక్కనే గుండ్లకమ్మ నది ఉన్నా ఆ నీరు ఎప్పుడు వస్తాయో.. ఎప్పుడు రావో తెలియని పరిస్థితి నెలకొంది. గ్రామస్తుల నీటి కష్టాలకు చెక్ పెట్టేందుకు ఆ గ్రామ సర్పంచ్ డొక్కా మరియమ్మ నూతన ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఆ వెంటనే 22-12-2023న పంచాయతీ తీర్మానం చేశారు. దీని కోసం అప్పటి ఆర్డబ్ల్యుఎస్ ఏఈని అనేక సార్లు సంప్రదించినా సదరు కాంట్రాక్టరు పని మొదలు పెట్టలేదు అని దాటవేస్తూ వచ్చారు. అయినా జిల్లా అధికారులను కలిసినా ఇదిగో.. అదిగో అని సమాధానం చెబుతూ దాట వేశారు. ఈ లోపు ఎలక్షన్ కోడ్ రావడం.. ప్రభుత్వం మారడంతో ఇక ఆ ట్యాంక్ నిర్మాణం కాస్త అటకెక్కింది. అసలుకే నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని, సమస్య ఈ విధంగానే ఉంటే వచ్చేది వేసవికాలం కాబట్టి నీళ్ల కోసం అల్లాడాల్సిన పరిస్థితి వస్తుందని గ్రామస్తులు చెబుతున్నారు.

అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేదు

- డొక్కా సిద్దయ్య, కొలచనకోట

ట్యాంకు నిర్మాణం చేపట్టాలని అప్పటి ఆర్డబ్ల్యుఎస్ ఏఈను చాలా సందర్భాల్లో కలిశాను. చేస్తానని చెప్పాడు తప్ప పని లేదు. ఒంగోలు నీటిపారుదల శాఖ ఎస్ఈను కూడా కలిశాను. చేస్తారు అని చెప్పారు తప్ప పనులు మొదలవలేదు. గవర్న మెంట్ మారడంతో ట్యాంక్ నిర్మాణం పని అసలు మొదలే కాలేదు.

నీళ్ల కోసం ఇబ్బందులు పడుతున్నాం

- పాలపర్తి శ్రీకాంత్, స్థానికుడు

ఒక్కో కాలనీకి ఒక్కొక్క రోజు నీళ్లు ఇస్తున్నారు. ప్రస్తుతం ఉన్న వాటర్ ట్యాంకర్ నిండా నీళ్లు నింపలేక పోతున్నారు. కారణం అది శిథిలావస్థ కు చేరింది. ట్యాంకర్ పిల్లర్స్ అన్ని పాడై పోయాయి. ఒకవేళ ట్యాంకర్ నిండా నీళ్లు పెడితే ట్యాంకు పడుతుందని నిండా నీళ్లు నింపడం లేదు.

ట్యాంక్ పక్కకు వెళ్లాలంటేనే భయం

- బొమ్మల కోటేశ్వరరావు, స్థానికుడు

ప్రస్తుతం ఉన్న ఓవర్ హెడ్ ట్యాంక్ పక్కకు వెళ్లాలంటేనే భయమేస్తుంది. దీనికి తోడు మోటార్ల సమస్య, పైపులు లీకేజీ ఉంది. మోటార్ల రిపేరు వచ్చిన పుడు, ఏదైనా పైప్ లీకేజ్ అయినప్పుడు నీళ్ల సమస్య ఎక్కువగా వుంటోంది. కొత్త ట్యాంక్ నిర్మాణం చేపడితే దాదాపు నీళ్లకి ఎలాంటి ఇబ్బంది ఉండదు.

అర్హులందరికీ రేషన్‌కార్డులు: మంత్రి

ప్రజాశక్తి-టంగుటూరు

అర్హులందరూ నూతన రేషన్ కార్డులు, పింఛన్లకు దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీల కతీతంగా అర్హులైన వా రందరికీ కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అంది స్తుందని తెలిపారు. నియోజకవర్గంలోని అర్హులంతా గ్రామ సచివాలయాల్లో రేషన్ కార్డులు, పింఛన్లకు దర ఖాస్తు చేసుకోవాలని సూచించారు. అధికారులు దరఖా స్తులు పరిశీలించి అర్హులను ఎంపిక చేస్తారని వెల్లడిం చారు. ప్రజల సంక్షేమమే మా ధ్యేయం అని పేర్కొం టూ, ప్రభుత్వ హామీలను పూర్తిగా నెరవేర్చుతామని మంత్రి స్పష్టం చేశారు.

పుస్తకాలు పంపిణీ చేస్తున్న సుబ్బరాయుడు

ఎన్ఆర్ఐ 'నెప్పల' జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండలంలోని మద్దిరాలపాడు గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ నెప్పల సుబ్బారాయుడు జన్మదిన వేడుకలు సోమవారం చీర్వానుప్పలపాడు ఎంపీపీ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. తొలుత సుబ్బరాయుడు జన్మ దిన కేక్‌ను కట్ చేశారు. విద్యార్థులకు పలకలు, నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మద్దిరాలపాడుతోపాటు చేకూరపాడు, చదలవాడ, నాగులుప్పలపాడు గ్రామాల్లో నెప్పల సుబ్బరాయుడు శారద శారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని పలువురు కొనియా డారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.నా గరాజు, నెప్పల కృష్ణమూర్తి, గుమ్మడి సురేష్, టీడీపీ సీనియర్ నాయకులు తాళ్లూరి కృష్ణారావు, పెనుబోతు సునీల్ చుండూరు వెంకటేశ్వర్లు, కట్టా శ్రీరాములు, సిహెచ్.ఓ రాజేశ్వరి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయా, గ్రామస్తులు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు. ప్రసన్నాంజ నేయ స్వామి దేవస్థానంలో పూజలు నిర్వహించారు.

ఒంగోలు బ్రాంచ్ కాలువలో తగ్గిన నీటి ప్రవాహం

ప్రజాశక్తి-చీమకుర్తి

సాగర్ పరిధిలోని ఒంగోలు బ్రాంచ్ కాలవలో నీటి ప్రవాహం తగ్గింది. సోమవారం రామతీర్థం రిజర్వాయర్ నుంచి దిగువకు 390 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. వస్తున్న నీటిలో కారుమంచి కాలువకు 60 క్యూసెక్కులు, త్రోవగుంట మేజర్‌కు 40 కేసులు, ఒంగోలు బ్రాంచ్ కాలువకు 160 క్యూసెక్కులు, త్రోవగుంట మేజర్ దిగువకు 100 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. రిజర్వాయర్‌లోకి 150 క్యూసెక్కుల నీరు వస్తుండగా దిగువకు 390 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. గత రెండు రోజులుగా ఎగువ నుంచి డ్యామ్‌లోకి నీరు రావడం తగ్గింది. దీంతో అధికారులు నీటి విడుదలను కొంతమేర తగ్గించారు. ప్రస్తుతం రైతులు పొగాకు, మిరప, వరి పంటలకు నీటి వాడకం ఎక్కువగా ఉంది. నీటి విడుదల క్రమేణ పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. డ్యాములో 85.35 మీటర్ల నీటిమట్టం ఉండాల్సి ఉండగా, ప్రస్తుతం 84 మీటర్ల మట్టం ఉంది.

నులిపురుగుల నివారణ దినోత్సవం

ప్రజాశక్తి-శింగరాయకొండ

విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్లు మింగిస్తున్న డాక్టర్లు

విద్యార్థులందరికీ ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా ఇవ్వాలని వైద్యాధికారి చైతన్య కృష్ణ అన్నారు. శింగరాయకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో డాక్టర్ దీరేంద్ర ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల దినో త్సవం సందర్భంగా పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్లు మింగించారు. మండలంలోని ప్రాథమిక పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రా లు, కళాశాలల్లో 14,149 విద్యార్థులకు మిం గించారు. ఈ సందర్భంగా డాక్టర్ చైతన్యకృష్ణ మాట్లాడుతూ నులిపురుగులు పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను హాని కలిగిస్తాయన్నారు. రక్తహీనతను కలగ జేస్తాయని, వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత ద్వారా వీటిని ఈ నివారించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వంశీధర్, డాక్టర్ లీనారేఫల్, ఆరోగ్య పరిరక్షణ సయ్యద్ మసూద్‌అలీ, వి.జయమ్మ, సంపూర్ణమ్మ, ఆసుపత్రి సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పొన్నలూరు: మండలంలో సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా 15 సచివాలయాల్లోని 19 ఏళ్లలోపు పిల్లలందరికీ ఆల్బెం డజోల్ మాత్రలు మింగించారు. మండలంలో 4,891 పిల్లలకు గాను సోమవారం 4,827 మంది పిల్లలకు టాబ్లెట్ మింగించారని వైద్యాధికారి డాక్టర్ కృష్ణ చైతన్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నులి పురుగులవేవి పేగుల నుంచి పోషకాలను గ్రహించి అభివృద్ధి చెందే పరాన్న జీవులన్నారు. వీటి ద్వారా శరీరంలో రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి లేకపో వడం, బలహీనత, కడుపునొప్పి, వికారం, విరోచనాలు, బరువు తగ్గడంతో మరిన్ని ఇబ్బందులు తలెత్తుతాయ న్నారు. నులిపురుగుల నిర్మూలనతో రక్తహీనత నియం త్రణ, పోషకాల గ్రాహ్యతను మెరుగుపర్చే ప్రయోజనాలు కలుగజేస్తుందన్నారు.. ప్రధానంగా అపరిశుభ్రత వల్ల నులి పురుగులు వ్యాపిస్తాయని, స్కూళ్లలో విద్యార్థులు చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. భోజనానికి ముందు మరియు మూత్ర విసర్జన అనంతరం చేతులు సబ్బుతో కడుక్కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవికిరణ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సుబ్బారావు, ఆరోగ్య విస్తరణ అధికారి సురేష్ బాబు, సూపర్‌వైజర్లు శ్రీనివాస్, జ్యోతి, సుజాత, అన్ని గ్రామాల్లో పనిచేస్తున్న ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌లు, ఆశావర్కర్లు, అన్ని స్కూళ్లలో ఉన్న టీచర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రసాద్‌ను అభినందిస్తున్న ఎంఈవో, ఉపాధ్యాయులు

జాతీయ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-టంగుటూరు

జరుగుమల్లి ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయు లుగా పని చేస్తున్న ఎస్.టి.ప్రసాద్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మర్రిబోయిన శ్రీనివాసరావు తెలిపారు. 43వ రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలు అనంతపూర్‌లో ఈ నెల 8వ తేదీ నుంచి 9వ తేదీ వరకు జరిగాయి. ఈ పోటీలలో 45 సంవత్సరాల కేటగిరీలో వ్యాయామ ఉపాధ్యాయుడు ఎస్.టి.ప్రసాద్‌కు షాట్ పుట్‌లో సిల్వర్ మెడల్, జావలిన్ త్రోలో సిల్వర్ మెడల్, డిస్కస్ త్రోలో సిల్వర్ మెడల్, పరుగు పందెంలో సిల్వర్ మెడల్ సాధించారు. మార్చి నెలలో బెంగళూరులో నిర్వహించనున్న జాతీయ స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో ఈయన పాల్గొంటారని తెలిపారు. మెడల్స్ సాధించిన ప్రసాదును పాఠశాల ప్రధానోపాధ్యాయు లు మర్రిబోయిన శ్రీనివాస్, జరుగుమల్లి ఎంఈవో నాగేం ద్రవదన్, పాఠశాల ఉపాధ్యాయులు యల్.శ్రీనివాసరావు, విద్యార్థులు అభినందించారు.

చెక్కు అందజేస్తున్న మంత్రి స్వామి

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ప్రజాశక్తి-కొండపి

కొండపి మండలంలోని చోడవరం గ్రామానికి చెందిన కాకుమాని ప్రవీణ్ కుమార్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.3,05,000 చెక్కును రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి అందజేశారు. సోమవారం నాయుడుపాలెంలో బాధితుడికి ఈ మేరకు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ సీఎం సహాయనిధి వచ్చే కృషి చేసిన మాజీ సర్పంచ్ గుంటుపల్లి హరిప్రసాద్, రావిపాటి బాలకృష్ణకు ప్రత్యేకత కతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

ప్రజాశక్తి-కొండపి

బ్యాగులు పంపిణీ చేస్తున్న ఎస్ఐ

మండలంలోని ముద్దులూరు రోడ్డులోని కవనెంట్ చర్చిలో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కొండపి ఎస్ఐ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ తల్లితండ్రులను కోల్పోయిన పేద విద్యార్థులకు సహాయం చేయడం అభినందనీయమన్నారు. దాత కట్టావారిపాలెంకు చెందిన చింతల వెంకయ్య గారి కుమారుడు వెంకట అఖిల్‌కు అభినందనలు తెలియజేశారు. చర్చి పాస్టర్ అంగలకుర్తి బ్రహ్మయ్య మాట్లాడుతూ జిల్లాలోని కొండపి, దర్శి, సంతనూతలపాడు, టంగుటూరు, చీమకుర్తి మండలాలకు చెందిన 30 మంది పేద విద్యార్థులకు సహాయం చేసిన మన ఊరి వికాసం స్వచ్ఛంద సంస్థకు, దాతలకు కతజ్ఞతలు తెలియజేశారు. చింతల వెంకట అఖిల్ ఆర్థిక సహాయంతో గతంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మన ఊరి ఆరోగ్య వికాసం అధ్యక్షుడు కట్టా రవికుమార్, కార్యకర్తలు కె.లక్ష్మీ నరసింహం, కె.రాము, ఆరికట్ల రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ త్యాగరాజు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - దొనకొండ

ఎస్సై త్యాగరాజు

స్థానిక పోలీస్‌స్టేషన్ నూతన ఎస్సైగా త్యాగరాజు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన ఎస్ఐ విజయ్ కుమార్ విఆర్‌కు బదిలీ కాగా ఒంగోలు వన్ టౌన్‌లో ఎస్ఐగా పనిచేస్తున్న త్యాగరాజు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రజలకు అందుబాటులో ఉండి శాంతిభద్రతలను కాపాడేందుకు బాధ్యతగా పనిచేస్తానని అన్నారు. గ్రామాల్లో ఎటువంటి అసాంఘీక కార్యక్రమాలు జరుగుతున్నా తమ దృష్టికి తెచ్చి పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పోలీస్ సిబ్బంది, పలువురు ప్రజాప్రతినిదులు, గ్రామస్తులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

విరాళం అందజేస్తున్న నరసింహారాజు

నారాయణస్వామి ఆలయ ఆదాయం రూ.2,22,713

ప్రజాశక్తి-సిఎస్.పురం

మండలంలోని మిట్టపాలెం నారాయణస్వామి ఆదివారం ఆదాయం రూ.2,22,713 వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి గిరిరాజు నరసింహబాబు తెలిపారు. టికెట్లు అమ్మకం ద్వారా రూ.54,980, ప్రసాదాలు అమ్మకం ద్వారా రూ.22,480, మహా ప్రాకార నిర్మాణంనకు రూ.5,116, అన్నదానంనకు రూ.1,21,089, పంచామృత అభిషేకంనకు విరాళం రూ.19,048 వచ్చినట్లు తెలిపారు. ఇందులో శాశ్వత అన్నదానంనకు మండలంలోని చింతపూడి గ్రామ వాస్తవ్యులు ముప్పాళ్ళ నరసింహారాజు, జయసుధ దంపతులు రూ.10,116 అందజేశారని తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో మతిస్థిమితం లేని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - మర్రిపూడి

మండలం గంగపాలెంకు చెందిన మతిస్థిమితం లేని వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. గ్రామానికి మూడు కిలో మీటర్ల దూరంలోని పొదిలికొండలో పురుగుల మందు తాగి అనుమానాస్పద స్థితిలో పడి ఉన్న పులి కోటయ్య (42) అనే వ్యక్తిని సోమవారం గ్రామస్తులు గుర్తించారు. మూడు రోజుల నుండి గ్రామంలో ఈ మతిస్థిమితం లేని వ్యక్తి కనపడక పోవడం, అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటనతో గ్రామస్తులు సోమవారం ఒకసారిగా ఆశ్చర్యపోయారు. కొండ సమీపంలో పొదల్లో నుండి దుర్వాసన వస్తుండడంతో అటుగా వెళ్లిన పశువుల కాపరులు మృతుడిని గుర్తించారు. గ్రామంలో కనపడని రోజునే కోటయ్య మృతి చెందినట్లు భావిస్తున్నారు. అయితే మతిస్థిమితం లేని వ్యక్తి పురుగుల మందును యాదృచ్ఛికంగా సేవించాడా? లేక ఎవరి ప్రమేయమైనా ఉందా అనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సమాచారం అందుకున్న మర్రిపూడి పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిసరాలు పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్ బాబు తెలిపారు.

రోడ్డుప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి - కురిచేడు

మండలంలోన బోధన్నంపాడు గ్రామానికి చెందిన వేమా నాగార్జున (32) దర్శి నుండి తన స్వగ్రామానికి బయలుదేరి వస్తుండగా తమ గ్రామ సరిహద్దుల్లో తను ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తాపడగా తీవ్రమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనపై కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని దర్శి ప్రభుత్వ వైద్యశాలకు పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు ఎస్ఐ ఎం శివ తెలిపారు.

అగ్నిప్రమాదంలో కంది పంట దగ్ధం

ప్రజాశక్తి - సిఎస్‌పురం రూరల్

మంటలు అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

మండలంలోని ఏ కొత్తపల్లి గ్రామానికి చెందిన బసిరెడ్డి వెంకట సుబ్బారెడ్డికి చెందిన కంది పంట అగ్ని ప్రమాదానికి గురైంది. ఆదివారం రాత్రి అగ్నిప్రమాదం జరిగింది. కొత్తపల్లి నుంచి నాగంపల్లి వెళ్లే దారిలో ఆయన కంది సాగు చేసిన పొలం ఉంది. ఈ పొలం విషయంలో గ్రామానికి చెందిన నాగూర్ అనే వ్యక్తికి తనకు వివాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆదివారం అర్ధరాత్రి సమయంలో కంది పంటలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. కంది పంటలో మంటలు గుర్తించిన సమీపంలోని మరొక పొలంలో ఉన్న వ్యక్తులు వెంకట సుబ్బారెడ్డికి సమాచారం అందించారు. అలాగే కనిగిరి అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. దీంతో కనిగిరి అగ్నిమాపక సిబ్బంది స్థానిక పోలీసులు వచ్చి మంటలను అదుపు చేశారు. కాగా తమ గ్రామానికి చెందిన నాగూర్ అనే వ్యక్తి తనపై దౌర్జన్యం చేస్తూ ఆ పొలం స్వాహా చేయాలని చూస్తున్నారని, ఈ నేపథ్యంలో గత శుక్రవారం తన కంది చేనును దగ్ధం చేస్తానంటూ సవాలు చేశారని, ఈ అగ్ని ప్రమాదం అతని పనే అయి ఉంటుందని బాధితుడు వెంకటసుబ్బారెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి అగ్ని ప్రమాదానికి కారణమైన వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

'ఉపాధి'లో స్పష్టమైన పురోగతి కనిపించాలి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఉపాధి హామీ పనులలో ప్రతి వారం స్పష్టమైన పురోగతి కనిపించాలని జిల్లా కలెక్టరు శ్రీమతి ఏ. తమీమ్ అన్సారియా తెలిపారు. పని దినాల కల్పనలో లక్ష్యాన్ని చేరుకోవాలని స్పష్టం చేశారు. సోమవారం ప్రకాశం భవనం నుంచి మండల స్థాయి అధికారులతో పలు అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిందారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాది కూలీల మొబిలైజేషన్, సగటు వేతనం పెంపుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఎంఎస్ఎంఇ సర్వే లో రోజు వారీ లక్ష్యాలను నిర్దేశించుకుని పకడ్బందీగా నిర్వహించాలని స్పష్టం చేశారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా అందించే సేవలలో నిర్లక్ష్యాన్ని సహించబోమన్నారు. మ్యాపింగ్ లో లేని రేషన్ కార్డుదారులను గుర్తించడంతో పాటు భూముల రికార్డుల

అధికారులకు కలెక్టర్ ఆదేశం

పరంగానూ పరిశీలించి మిస్సింగ్ సిటిజన్స్ ను మ్యాపింగ్ చేయాలన్నారు. హౌస్ హెూల్డ్ జియో టాగింగ్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని స్పష్టం చేసారు. ఎన్‌పిసిఎల్ సర్వే త్వరగా చేయాలని, ఆరేళ్ళ లోపు చిన్నారులకు ఆధార్ కార్డు మంజూరుపై దృష్టి సారించాలన్నారు. అసంఘటిత రంగ కార్మికులకు ఈ శ్రమ్ కార్డుల నమోదు ప్రక్రియను సచివాలయ ఉద్యోగులు వేగవంతం చేయాలని కలెక్టరు ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ బి. చిన ఓబులేసు, జడ్పీ సిఇఓ బి.చిరంజీవి, డ్వామా పీడీ జి. జోసఫ్ కుమార్, హౌసింగ్ పీడీ శ్రీనివాస ప్రసాద్, సిపిఓ డి.వెంకటేశ్వర్లు, డిపిఓ జి. వెంకట నాయుడు, బిసి కార్పోరేషన్ ఈడీ ఎం. వెంకటేశ్వరరావు, సర్వే శాఖ ఏడీ గౌస్‌బాషా పాల్గొన్నారు.

అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి : సిఐ

ప్రజాశక్తి-తాళ్ళూరు

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని స్థానిక సీఐ వై రామారావు అన్నారు. దర్శిలోని ఝాన్సీ విద్యా సంస్థల 20వ వార్షికోత్సవ వేడుకలు ఆ సంస్థల కరస్పాండెంట్ డాక్టర్ కోటిరెడ్డి, ప్రెసిడెంట్ పి ఝాన్సీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులు అంకితభావంతో ఇష్టంగా పట్టుదలతో చదివి ఉన్నత స్థితికి చేరాలని సూచించారు. పోటి తత్వాన్ని అలవర్చుకోవాలని అన్నారు. క్రమశిక్షణతో చదివి పాఠశాల, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. చదువుతోపాటు సామాజిక అంశాలపై అవగాహన కలిగి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని కోరారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ డాక్టర్ బి కోటిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల్లో మానసికంగా ఒత్తిడిని తట్టుకునే విధంగా చదవాలని అన్నారు. తమ విద్యా సంస్థల్లో చదివిన విద్యార్థులు డాక్టర్లు, ఇంజనీర్లుగా దేశ, విదేశాల్లో స్థిరపడ్డారని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దేందుకు తమ సిబ్బంది కృషి చేస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో విద్యా సంస్థల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణతో మంచి ఆరోగ్యం

నులిపురుగుల మాత్రలు మిగిస్తున్న డాక్టర్ శరత్ చంద్ర

తూర్పుగంగవరంలో మాత్రలు మింగిస్తున్న డాక్టర్ మౌనిక

ప్రజాశక్తి - పొదిలి

బాలికలు చేతులు శుభ్రం చేసుకోవడం ద్వారా వివిధ రకాల వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చని డాక్టర్ శరత్ చంద్ర అన్నారు. జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా మండలంలోని ఇవ్వలేరు వద్ద కెజిబివి పాఠశాల బాలికలకు సోమవారం అవగాహన కల్పించారు. హ్యాండ్ వాష్ చేసుకోవడం, నులి పురుగుల మాత్రల ఉపయోగాలు గురించి వివరించారు. ప్రతి 6 నెలలకి ఒకసారి తప్పనిసరిగా ఈ మాత్రలు తీసుకోవాలని, లేకపోతే రక్తహీనత వస్తుందని తెలిపారు. పాఠశాల్లోని 198 మందికి నులిపురుగులు మాత్రలు మింగించారు. కార్యక్రమంలో కెజిబివి ప్రిన్సిపాల్ అనురాధ, ఎఎన్ఎం కె విజయ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాళ్ళూరు : మండలంలోని పాఠశాల్లో విద్యా, వైద్య ఆరోగ్య శాఖలు సంయుక్తంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా బాల, బాలికలకు ఆల్బెండజోల్ మాత్రలను సోమవారం మిగించారు. ఈ మాత్రలను రెండేళ్ల వయసు నుండి 19ఏళ్ల వయసు వరకు బాల బాలికలకు ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. ఈ మాత్రలు మింగటం ద్వారా కడుపులో నులిపురుగులు నివారించబడి జీర్ణశక్తి బాగా జరిగి ఆరోగ్యవంతులుగా ఉంటారని వైద్య ఆరోగ్య సిబ్బంది సుజాత తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పోలంరెడ్డి సుబ్బారెడ్డి, వైద్య సిబ్బంది అంజలి, శ్రీదేవి పాల్గొన్నారు. తూర్పు గంగవరం పిహెచ్‌సి పరిధిలోని పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రాల్లో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఒకటి నుండి 19ఏళ్లలోపు పిల్లలకు అల్బెడ్‌జోల్ మాత్రాలు సోమవారం పంపిణీ చేశారు. వైద్యాధికారులు ఎవి మౌనిక, ఎవి శ్రీకాంత్‌రెడ్డి పిహెచ్‌సి పరిధిలోని సచివాలయాలు, తూర్పు గంగవరం, లక్కవరం, దోసకాయలపాడు, నాగంబొట్లపాడెం, వెలుగువారిపాలెం, బొద్దికూరపాడు గ్రామల పరిధిలోని పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రాల్లోని మందులు పంపిపిణీ చేశారు. హచ్ఇఓ కె చంద్రశేఖర్ బాబు, పిహెచ్ఎన్ ఎంవి రమణమ్మ, వి సుశీల పాల్గొన్నారు.

దర్శి : కాలేజి యేట్ విద్యా డైరెక్టరేట్ సూచనల ప్రకారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సోమవారం నిర్వహించారు. ప్రభుత్వ సూచనల ప్రకారం విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్‌వి రమణ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంగా పరిగణించబడే ఈ రోజును 2015లో భారతదేశంలో ప్రారంభించారని తెలిపారు. దేశంలో మట్టి ద్వారా సంక్రమించే హెల్మిన్త్‌లను పొందే ప్రమాదం ఉన్న దాదాపు 240 మిలియన్ల మంది పిల్లలను లక్ష్యంగా చేసుకోవడం మంచి పరిణామమని అన్నారు. నేల ద్వారా సంక్రమించే హెల్మిన్త్‌ల సంక్రమణ రక్తహీనత, పోషకాహార లోపం, శారీరక, మానసిక, అభిజ్ఞా అభివృద్ధి బలహీనపడటం, పాఠశాల భాగస్వామ్యం తగ్గడం వంటి వాటికి దారితీస్తుందని తెలిపారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం లక్ష్యం పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రాల వేదిక ద్వారా 1 నుండి 19ఏళ్ల పిల్లలందరికీ నులిపురుగుల నిర్మూలన, ఆరోగ్యం, పోషకాహార స్థితి, విద్యకు ప్రాప్యత, జీవన నాణ్యతను మెరుగుపరచడం జరుగుతుందన్నారు. పొలిటికల్ సైన్స్ లెక్చరర్ డాక్టర్ కె ప్రభుదాస్, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ వి సుజాత, ఎం రాజేశ్వరి, ఎంఎల్‌హెచ్‌పి పద్మావతి, ఆశా వర్కర్ పాల్గొన్నారు.

కొనకనమిట్ల : స్థానిక ఎంపిపి స్కూల్‌లో ఆల్బెండజోల్ మాత్రలు విద్యార్థుల చేత ఎంపిడిఓ ఈశ్వరమ్మ, డాక్టర్ బాలయ్య, హెచ్ఎం జి కాశీరెడ్డి సోమవారం మింగించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి మస్తాన్, పి రహీం, అంగన్‌వాడి సూపర్‌వైజర్ లక్ష్మీ ప్రసన్న, మహిళా పోలీస్ ఆషాబేగం, ఎఎంఎన్ భాగ్యలక్ష్మీ పాల్గొన్నారు. స్థానిక ఆదిఆంధ్ర పాఠశాల్లో కొనకనమిట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎస్పీ బాలయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను ఎంపిడిఓ డి ఈశ్వరమ్మ మిగించారు.

దర్శిలో విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేస్తున్న వైద్యులు

మాత్రలు మింగిస్తున్న ఎంపిడిఓ ఈశ్వరమ్మ

బాలల ఆరోగ్య రక్షణకు చర్యలు : జేసీ

ప్రజాశక్తి- చెరుకుపల్లి

బాలలలో రక్తహీనత, అనారోగ్య సమస్యల నిర్మూలనకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని కావూరు వినయాశ్రమం బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. జేసీ ప్రఖర్ జైన్ మాట్లాడుతూ ఆరోగ్య భారతావానికి ప్రతి ఒక్కరూ కషి చేయాలన్నారు. తమ సామాజిక బాధ్యతగా అందరూ పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో రేపల్లె ఆర్‌డిఒ రామలక్ష్మి, డి ఎం హెచ్ఒ విజయమ్మ, డిఇఒ పురుషోత్తం, తహశీల్దారు పద్మావతి , ఎంఇఒ లాజర్, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల : జాతీయ నులిపురుగులు నివారణ దినోత్సవంలో భాగంగా పట్టణంలో మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో బి. మరియమ్మ, సిహెచ్ఒ పద్మావతి , హెచ్ఎం రాజశ్రీ, ఉపాధ్యాయులు, ఎఎన్ఎం, ఆశా కార్యకర్త పాల్గొన్నారు.

భట్టిప్రోలు : జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా స్థానిక బిఎఆర్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎంపిడిఒ ఎస్‌వి. రమణ నులిపురుగుల నివారణ మాత్రలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ నీలం దేవరాజ్ , పాఠశాల ఉపాధ్యాయులు అంగన్ వాడీలు,ఆశా వర్కర్లు పాల్గొన్నారు. అదేవిధ:గా వేమూరులో ఎంఇఒ ఐ. వెంకటేశ్వరరావు చేతుల మీదుగా విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు అందజేశారు.

నిజాంపట్నం : ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులి పురుగులను నులిమేద్దామని కూచినపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగార్జున తెలిపారు. .జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండలంలోని బొర్రావారిపాలెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు ఆల్బెండాజోల్ మాత్రలు పంపిణీ చేశారు. తొలుత విద్యార్థుల చేత హ్యాండ్ వాష్ చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ మురళి, ఉపాధ్యాయులు, ఎఎన్ఎంలు, ఆశాలు, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

పర్చూరు : పిల్లల్లో నులి పురుగుల నివారణకు చర్యలు

నులిపురుగు నివారణ మాత్రలు అందజేస్తున్న జేసీ ప్రఖర్ జైన్

తీసుకోవాలని సిడిపిఒ జి.సుభద్ర తెలిపారు. జాతీయ నుదుపురుగుల దినోత్సవం సందర్భంగా స్థానిక నెహ్రూ నగర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల చేత నులిపురుగుల నివారణ మాత్రంలు మిగించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ పి. దీపాదేవి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

అద్దంకి : విద్యార్థులు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని చక్రాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కెవి. శ్రీనివాసరావు తెలిపారు. జాతీయ నులిపురుగుల దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిహెచ్ఒ నాగేశ్వరావు మాట్లాడుతూ నులిపురుగుల నివారణ మాత్రను నమిలి మింగాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సత్తార్, విజయ, శివ పార్వతి రేణుక పాల్గొన్నారు. అదేవిధంగా గాజులపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో డాక్టర్ జయ సింహ ఆధ్వర్యంలో విద్యార్థులకు నులి పురుగు నివారణ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

కర్లపాలెం : ప్రతి ఒక్కరూ ఆహారం తీసుకునే ముందు కనీసం రెండు నిమిషాల పాటు చేతులను శుభ్రపరుచుకోవాలని జిల్లా మలేరియా అధికారి ఎం. గోపీనాథ్ తెలిపారు. స్థానిక శ్రీ భార్గవి హైస్కూల్‌లో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నులుపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. ఈ ఆ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ పివి. సురేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారి గోపీనాథ్ మాట్లాడుతూ కనీసం ఏడాదికి రెండుసార్లు డి వార్మింగ్ మాత్రలను వేసుకొనడం వలన రక్తహీనతను నివారించవచ్చును అన్నారు. జిల్లా ఇమ్మినైజేషన్ అధికారి మనోజ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించుకునే విధంగా ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఎంపిడిఒ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పి.లక్ష్మి, సిహెచ్ఒ నాగేశ్వరరావు, మేరీ, ప్రభావతి, ఇస్సాక్, వైద్య సిబ్బంది లావణ్య, శాంతి ప్రియ, వెంకటేశ్వరమ్మ, పాఠశాల సిబ్బంది సునీత, వనజ, దివ్య చక్రవర్తి, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

నగరం : జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ధూళిపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ నజీల పర్వీన్, డ్టార్ జాన్ ప్రసాద్, ఎంపిడిఒ ఎం. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ పిల్లలు మట్టిలో ఆడుకోవడం, చేతులు శుభ్రంగా కడగకపోవడం వల్ల నులిపురుగుల సమస్య వస్తుందన్నారు. గోర్లలో నిలిచిన మురికి నేరుగా నోటిలోకి వెళ్లి కడుపులో పురుగులుగా మారే ప్రమాదం ఉందన్నారు. పిల్లలు శుభ్రతను పాటించడం ద్వారా ఈ సమస్యలను నివారించుకోవచ్చని తెలిపారు. ప్రతిసారి ఆహారం తినే ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలన్నారు.

పంగులూరు : జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా విద్యార్థుల చేత ఆల్బెండొజోల్ టాబ్లెట్లను మింగించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారులు డాక్టర్ కె . శివ చెన్నయ్య డాక్టర్ కె. బాల రాజేశ్వరి ఆధ్వర్యంలో ఎంపీడీవో స్వరూప రాణి చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వ్యక్తిగతంగా పరిశుభ్రంగా ఉండాలని, మంచి పౌష్టికాహారం ఆహారం తీసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ అనురాధ, ఉపాధ్యాయులు, ఎఎన్ఎంలు, సిహెచ్ఒంలు, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

వేటపాలెం : ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవాలంటే పిల్లల చేత నులిపురుగుల నివారణ మాత్రలు మింగించాలని ఎంపిడిఒ మెడబలిమి రాజేష్ బాబు తెలిపారు. మండల పరిధిలోని పందిళ్ళపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహిమచారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ పందిళ్ళపల్లి వైద్యశాల వైద్యుడు డాక్టర్ జయ కుమార్ మాట్లాడుతూ నులిపురుగులు నివారణ మాత్రలు మింగటం వల్ల రక్తహీనత నుంచి రక్షణ పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి అన్నం శ్రీనివాసరావు, ఎంఇఒ జెవి. సుబ్బయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేడబలినమి శేఖర్‌రావు, పంచాయతీ సెక్రటరీ తాటి మాల్యాద్రి రావు, డాక్టర్ హర్ష ఎఎన్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాపట్లలో మాత్రలు మింగిస్తున్న వైద్యసిబ్బంది

కర్లపాలెంలో మాత్రలు మింగిస్తున్న మలేరియా అధికారి

'గుండె పోటు'కు తక్షణ వైద్యం అత్యవసరం

డాక్టర్ ఎం. రత్నకుమారి

ప్రజాశక్తి - నగరం

గుండె పోటు (హార్ట్ అటాక్) వచ్చిన వారికి తక్షణ వైద్య సహాయం అత్యంత ముఖ్యమని ప్రభుత్వ వైద్యాధికారిణి డాక్టర్ ఎం. రత్నకుమారి తెలిపారు. గుండె పోటుకు గురైన వ్యక్తికి మొదటి గంటలోనే వైద్యం అందించినట్లయితే, ప్రాణాలను రక్షించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆమె తెలిపారు. గుండెపోటుపై అవగాహన కల్పిస్తూ వాల్‌పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల యువకుల్లో గుండె పోటు కేసులు పెరుగుతున్నాయన్నారు. చాలా మంది ఛాతి నొప్పిని సాధారణ గ్యాస్ నొప్పిగా భావించి నిర్లక్ష్యం చేస్తున్నట్లు తెలిపారు. ఇది ప్రాణాంతకమవుతుందని ఆమె హెచ్చరించారు. ఎవరికైనా గుండెల్లో నొప్పి అనిపిస్తే వెంటనే 108 అంబులెన్స్ ద్వారా సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకోవాలని

అవగాహన కల్పిస్తున్న డాక్టర్ రత్నకుమారి

సూచించారు. గుండె పోటు వచ్చిన 12 గంటల లోపు ప్రత్యేక ఇంజెక్షన్ వేస్తే, రోగి ప్రాణాలను కాపాడే అవకాశం ఉందన్నారు. ఈ ఇంజెక్షన్ రక్తనాళాల్లోని గడ్డలను కరిగించి గుండెకు రక్తప్రవాహం సాఫీగా కొనసాగేలా చేస్తుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ ఇంజెక్షన్ ఉచితంగా అందుబాటులో ఉన్నట్లు ఆమె తెలిపారు. ఈ ఇంజక్షన్ వల్ల ఎలాంటిి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఈసీజీ పరికరాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు పరుగులు పెట్టాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే అన్ని సదుపాయాలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఛాతి నొప్పిని గ్యాస్ ట్రబుల్ అని భ్రమించకూడదని, మొదటి లక్షణాలు కనిపించగానే 108 అంబులెన్స్‌కు కాల్ చేసి వెంటనే వైద్య సహాయం పొందాలని కార్డియాలజీ నిపుణురాలు డాక్టర్ సౌమ్య తెలిపారు. గుండె సంబంధిత వ్యాధులను నిర్లక్ష్యం చేయకుండా, ప్రతి ఒక్కరూ నిత్యం ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు.ఉచిత వైద్య సేవల గురించి ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ వైద్యశాఖ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ గుండె ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి.శాంతకుమారి, డాక్టర్ యామిని ప్రియా, డాక్టర్ ఎం. ప్రభాకర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విజేతలకు అభినందనలు

ప్రజాశక్తి - పంగులూరు : ఇటీవల ఇంకొల్లు రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వక్తృత్వ, వ్యాసరచన పోటీల్లో మండల పరిధిలోని కొండ మంజులూరు హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. సీనియర్, జూనియర్ విభాగాల్లో ప్రథమ స్థానం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు ఇమ్మడిశెట్టి అనిత తెలిపారు. పల్నాడు, ప్రకాశం, బాపట్ల, జిల్లా స్థాయిలలో నిర్వహించి ఈ పోటీల్లో సీనియర్ విభాగం వ్యాసరచన పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన పవన్ గోపికష్ణ ప్రథమ స్థానం సాధించినట్లు ఆమె తెలిపారు. వక్తృత్వ పోటీలో జాకబ్ జపానియా శాస్త్రి ప్రథమ స్థానం, జాన్ బాబు తృతీయ స్థానంలో నిలిచారన్నారు. జూనియర్ విభాగం వ్యాసరచన పోటీలో సంజన ప్రథమ స్థానం, వక్తత్వ పోటీలో రిత్విక్ ప్రథమ స్థానంలో నిలిచినట్లు అనిత తెలిపారు. విజేతలకు సోమవారం నిర్వహించిన రాడికల్ హ్యూమనిస్ట్ వార్షికోత్సవ సభలో సెంటర్ నిర్వాహకులు వేటూరి సత్య నారాయణ సోమవారం బహుమతులు అందజేసినట్లు ఆమె తెలిపారు. విజేతలను పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గోలి సంధ్యారాణి, వైస్ చైర్మన్ రావులపల్లి వెంకట నరసింహారావు, గ్రామ పెద్దలు చింతల సహదేవుడు దాత బొప్పూడి నాగేశ్వరావు అభినందించారు.

డంపింగ్ యార్డులను వినియోగంలోకి తేవాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి - వేటపాలెం : గ్రామపంచాయతీలలోని డంపింగ్ యార్డులను తక్షణమే వినియోగం లోకి తీసుకురావాలని ఎంపిడిఒ మేడబలిమి రాజేష్ బాబు ఆదేశించారు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీలతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ఈనెల 15 నుంచి ఉన్నత అధికారుల డంపింగ్ యార్డులను తనిఖీ చేయనున్నట్లు తెలిపారు. వేటపాలెం గ్రామ పంచాయతీలో ఆక్రమణకు గురైన స్థలం వివాదం అర్జీలను తక్షణమే పరిష్కరించాలని సెక్రటరీ మోతుకూరి మోహన్‌రంగారావుని ఆదేశించారు పందిళ్ళపల్లి కొత్తపేట పంచాయల్లో పెండింగ్ అర్జీలు, సమాచార హక్కు చట్టం దరఖాస్తులను పెండింగ్‌లో లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి అన్నం శ్రీనివాసరావు, సెక్రటరీలు పర్ణం పూర్ణ కుమారి, వేమూరి రామ్మోహన్ రావు, షేక్ గౌస్ మహాముద్దీన్ ఆలీ, బడుగు రమేష్ బాబు, వెంకటేశ్వరరావు బాలిగ సురేంద్ర బాబు, తాటి మల్యాద్రి రావు పాల్గొన్నారు

వ్యవసాయ ఆధునీకరణకు చర్యలు

ప్రజాశక్తి- చెరుకుపల్లి : వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునికీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఎఒ మహేష్ బాబు తెలిపారు. వ్యవసాయ రంగాన్ని డిజిటలైజేషన్ చేసి రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు ఆధార్ కార్డు తరహాలో 14 అంకెల విశిష్ట ప్రత్యేక గుర్తింపు నెంబర్ సొంత భూమి గల రైతులకు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. మండల పరిధిలోని కావూరు గ్రామంలో విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదును ఎఒ సోమవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రాయితీలు పొందాలంటే ఒక్క సొంత భూమి కలిగిన ప్రతి రైతు తప్పనిసరిగా రైతు సేవా కేంద్రాల వద్ద నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామ వ్యవసాయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి -అద్దంకి : సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి హుండీ ఆదాయాన్ని సోమవారం లెక్కించారు. దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు, దేవస్థానం కమిషనర్ మరియు సహాయ కార్య నిర్వహణ అధికారి ఎ.తిమ్మనాయుడు ఆధ్వర్యంలో హుండీ లెక్కించారు. హుండీ ఆదాయం రూ.27,94,895 వచ్చింది. అన్నదానికి రూ. రూ. 91,183 వివరాళాలుగా వచ్చినట్లు కమిషనర్ మరియు సహాయ కార్య నిర్వహణ అధికారి ఎం తిమ్మనాయుడు తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

'వెలిగొండ'కు నిధుల సాధన కోసం

నేడు రౌండ్‌టేబుల్ సమావేశం

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయడానికి కావలసిన నిధుల మంజూరు కోరుతూ బుధవారం నాడు రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జుజ్జూరి జయంతిబాబు, పమిడి వెంకటరావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంత ప్రజలకు అత్యంత కీలకమైన వెలిగొండ ప్రాజెక్టు పూర్తి గావించేందుకు అవసరమైన నిధులు రాబట్టడంలో ప్రజాప్రతినిధులు శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు. బడ్జెట్లో నిధులు కేటాయించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి ఎన్నో ఏళ్లయినా ఇప్పటికీ పూర్తి కాకపోవడంతో పశ్చిమ ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన వెలిగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ రౌండ్‌టేబుల్ సమావేశానికి ప్రజాసంఘాల బాధ్యులు, అభ్యుదయవాదులు హాజరుకావాలని కోరారు.

మాట్లాడుతున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

హోం కంపోస్ట్‌పై అవగాహన కల్పించండి

ఒంగోలు కార్పొరేషన్ కమిషనర్ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఇంటింటికీ వెళ్లి.. ప్రజలకు హోం కంపోస్ట్‌పై అవగాహన కల్పించాలని నగరపాలక సంస్థ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు శానిటరీ సెక్రటరీలకు సూచించారు. నగరపాలక సంస్థ పరిధిలోని శానిటేషన్ సెక్రటరీలకు ఒ.ఎం.సి లోని కౌన్సిల్ హాలులో సోమవారం వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ శానిటేషన్ కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. డిఎంఎ కార్యాలయం నుంచి వచ్చిన శానిటేషన్ ఎక్స్‌పర్ట్ ఉదయసింగ్ మాట్లాడుతూ చెత్త సేకరణ, హోమ్ కంపోస్ట్‌పై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో శానిటరీ సూపర్‌వైజర్ ఎన్.పిచ్చయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఎస్.కె.బాజీ, ఆంజనేయులు, వెంకట సుబ్బయ్య, డి.శ్రీనివాసరావు, శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

రజక వృత్తిదారులకు

నివాస స్థలాలు కేటాయించాలి

రజక సంఘం డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఒంగోలు నగర ప్రాంతంలో నివసిస్తున్న రజక వత్తిదారులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని రజక సంఘం విజ్ఞప్తి చేసింది. రజక సంఘం ఆధ్వర్యంలో సోమవారం నాడు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావును క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి రాయల మాలకొండయ్య మాట్లాడుతూ రజకులు నగరంలో అనేక సంవత్సరాలుగా చాలీచాలని అద్దె గదుల్లో వుంటున్నారని, అపార్ట్మెంట్లలోని ఇరుకైన గదుల్లో ఇబ్బంది పడుతూ జీవిస్తున్నారని, అటువంటి వారికి నివేశనా స్థలాలు ఇవ్వాలని కోరారు. దీనికి స్పందించిన శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ పూర్తిస్థాయి వివరాలతో కూడిన జాబితా తయారు చేసి ఇవ్వాలని, తనవంతు సహకారం అందించి.. నివేశనా స్థలాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు టంగుటూరి రాము, జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ కృష్ణయ్య, రమణమ్మ, చీమకుర్తి కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మంచికలపాటి శ్రీనివాసరావు, కొండయ్య, యోగమ్మ, పోలయ్య, మల్లికా ర్జున, కల్లగుంట శ్రీనివాసరావు, యానాదిరావు, గోపాల్, లక్ష్మణ, శ్రీనివాసులు, ఆంజనేయులు ఉన్నారు.

దామచర్లకు అర్జీ ఇస్తున్న నాయకులు

శివరాత్రి తిరునాళ్లకు విస్తృత ఏర్పాట్లు

ప్రజాశక్తి-చిన్నగంజాం

మండల పరిధిలోని శివరాత్రి తిరునాళ్లకు స్థానిక శివాలయం దేవస్థాన కమిటీ విస్తృత ఏర్పాట్లు చేసింది. అందులో భాగంగా సోమవారం చీరాల డీఎస్పీ సయ్యద్ మొయిన్ శివాలయం దేవస్థాన కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. తిరునాళ్లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. వాహనాల పార్కింగ్, ప్రజల రాకపోకల విషయంలో ఖచ్చితంగా నిబంధనలు పాటించాలని చెప్పారు. తాగునీటి వసతి మరుగుదొడ్ల వసతి, తదితర విషయాల గురించి క్షుణంగా పరిశీలించారు. కార్యక్రమంలో సర్కిల్ సిఐ రమణయ్య, ఎస్సై రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆల్బెండజోల్ మాత్రలతో రక్తహీనత నివారణ

కలెక్టర్ తమీమ్అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఆల్బెండజోల్ మాత్రలు మింగటం ద్వారా విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఎదుగుతారని, రక్తహీనత నుంచి నివారణ పొందవచ్చని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఒంగోలు జవహర్ నవోదయ విద్యాలయంలో కలెక్టర్ విద్యార్థులతో ఆల్బెండ జోల్ మాత్రలను నమిలి మింగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం ప్రతి ఆరు నెలలకు ఒక్కసారి నిర్వహిస్తున్నా మన్నారు. ప్రకాశం జిల్లాలో 01-19 సంవత్స రాల వయసు ఉన్న పిల్లలు 5,96,751 మంది ఉన్నారని, ఆల్బెండజోల్ మాత్రలు మొత్తం 6,80,000 అందుబాటులో ఉన్నాయన్నారు. 1-19 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలందరికీ అంగన్వాడీ, ప్రాథమిక, ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలల్లో ఈ మాత్రలను విధిగా మింగించాలన్నారు. మాత్రలు మింగటం ద్వారా పిల్లలు మానసికంగా, శారీరకంగా ఎదుగుతారని, అన్ని రంగాలలో ముందుండి లక్ష్యాలను చేరుకుంటారన్నారు. ఈ మాత్రలతో రక్తహీనత నివారించవచ్చని, పోషకాల గ్రాహ్యతను మెరుగుపరుస్తుందన్నారు. నులి పురుగులు సోకిన పిల్లలు, కిశోర బాలలు అనేక ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని, రక్తహీనత, ఆకలి మందగించడం, నీరసంగా ఉండడం, ఆందోళనకరంగా ఉండడం, తరచూ కడుపునొప్పి, వాంతులు, విరోచనాలు అవుతుండటం, బరువు తగ్గడం లక్షణాలు కలిగి ఉంటారన్నారు. నులి పురుగులు నివారించేందుకు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయరాదన్నారు. మరుగుదొడ్లను తప్పకుండా వినియోగించాలని, భోజనానికి ముందు, మరుగుదొడ్డి వాడిన తరువాత చేతులు శుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలని సూచించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆల్బెండజోల్ మాత్రలను మింగటంతో పిల్లలు చదువు పట్ల ఏకాగ్రత, చదువుకొనే సామర్థ్యం అభివృద్ధి చెందుతుందన్నారు. పోషకాహార లోపాలను నివారించవచ్చని తెలిపారు. ప్రస్తుతం అనివార్య కారణాలతో ఆల్బెండ జోల్ మాత్రలు మింగలేని పిల్లలకు ఈ నెల 17న మింగిస్తామన్నారు. కార్యక్రమంలో ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, ఆర్ఐఒ ఎ.సైమన్ విక్టర్, డిఇఒ ఎ.కిరణ్‌కుమార్ స్కూల్ ప్రిన్సిపాల్ వికె గీతాలక్ష్మి, డాక్టర్ పద్మజ, డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్ ఖాసీం, డాక్టర్ ప్రీతమ్, మాస్ మీడియా అధికారి డి.శ్రీనివాసులు, ఆర్‌బిఎస్‌కె, స్కూల్ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆల్బెండజోల్ మాత్ర వేస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

బిఎడ్ పరీక్షా కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఏకే యూనివర్సిటీ బీఈడీ మొదటి సెమిస్టర్ పరీక్షల కేంద్రాలను యూనివర్సిటీ సిఈ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆంధ్రకేసరి యూనివర్సిటీ పరిధిలో బి.ఎడ్ మొదటి సెమిస్టర్ పరీక్షలు సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమయ్యాయి. తొలిరోజు పరీక్షలు జరుగుతున్న తీరుతెన్నులను స్వయంగా పరిశీలించేందుకు ఆంధ్రకేసరి యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ కె.వి.ఎన్.రాజు మార్కాపురం ప్రాంతంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రం, వేమన డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రంతో పాటు ఐడియల్ అండ్ కష్ణ చైతన్య డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు జరుగుతున్న తీరు తెన్నులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఏకేయూ పరిధిలో 110 బి.ఎడ్ కళాశాలలు ఉండగా, మొత్తం 11,279 మంది విద్యార్థులకు రెగ్యులర్, సప్లమెంటరీ పరీక్షల నిర్వహణ కోసం 40 పరీక్షా కేంద్రాలను, 16 నోడల్ కేంద్రాలను ఆంధ్ర కేసరి యూనివర్సిటీ పరీక్షల విభాగం అధికారులు ఏర్పాటు చేశారు. పరీక్షలను సక్రమంగా నిర్వహించేందుకు, పరీక్షలను పర్యవేక్షించేందుకు ఒక్కో పరీక్షా కేంద్రానికి ఒకొక్క పరిశీలకునితో పాటు రెండు స్క్వాడ్ బందాలను కూడా నియమించారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ మౌళిక వసతులను తప్పకుండా కల్పించాలని ఎ.కే.యూ సి.ఈ. డాక్టర్ రాజు యూనివర్సిటీ పరిధిలోని అన్ని పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లకు, యాజమాన్యాలకు సూచించారు. ఆయన వెంట ఆంధ్ర కేసరి యూనివర్సిటీ పి.జి కో ఆర్డినేటర్(నాన్ కాన్సి డెన్షియల్ విభాగం) డాక్టర్ ఆర్.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న దృశ్యం

ఖబరస్తాన్ స్థలం ముస్లిములకే కేటాయించాలి

- షాదీఖానా నిర్వహణ ప్రభుత్వమే చేపట్టాలి..
- రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ముస్లిములకు కేటాయించిన ఖబరస్తాన్ స్థలాన్ని ముస్లిములకే కేటాయించాలని, షాదీఖానా అద్దెను రద్దు చేయాలని, ముస్లిం మైనార్టీల మనోభావాలు దెబ్బతీసే చర్యలను విడనాడాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. సోమవారం నాడు ఎల్బీజీ భవన్‌లో ఆవాజ్ నగర కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. నగర నాయకులు సయ్యద్ గుల్ హుస్సేన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆవాజ్ నాయకులు పఠాన్ కరీముల్లా మాట్లాడుతూ 120 ఏళ్ల క్రితం కొత్త బస్టాండ్ సమీపంలో ముస్లిములకు ఇచ్చిన ఖబరస్తాన్ పూర్తిగా సమాధులతో నిండిపోవడంతో ప్రత్యామ్నాయ స్థలం కోసం 20 ఏళ్ల నుంచి పోరాడిన వైనాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ముస్లిం పెద్దలతో పాటు పలు ప్రజా సంఘాల పోరాటాల ఫలితంగా నాలుగేళ్ల క్రితం ఒంగోలు కార్పొరేషన్ ఎనిమిదో డివిజన్ పోతురాజు కాల్వ వంతెన సమీపంలో సర్వేనెంబర్ 42, 43లో రెండు ఎకరాల పోరంబోకు భూమిని అప్పటి ప్రభుత్వ అధికారులు కేటాయించారని ఈ సందర్భంగా చెప్పారు. దీనికి సంబంధించి కౌన్సిల్లో ముస్లిముల స్మశాన వాటికగా తీర్మానం కూడా జరిగిందన్నారు. ముస్లిములకు కేటాయించిన స్మశానస్థలాన్ని రద్దుచేసి పార్కుగా అభివృద్ధి చేస్తామని శాసనసభ్యులు స్థానికులకు వాగ్దానం చేశారని, అటువంటి ప్రయత్నాన్ని విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐయం జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ముస్లింలకు కేటాయించిన స్మశాన వాటిక స్థలం విషయంలో రాజకీయం తగదని హితవు పలికారు. హైకోర్టు సైతం స్మశాన వాటికకు చెందిన భూమి ముస్లిములకే చెందుతుందని తీర్పు ఇచ్చినప్పటికీ తీర్పును అమలు చేయకుండా అతిక్రమించటం సరైనది కాదని అన్నారు. ముస్లిం మైనారిటీల పట్ల వివక్షత తగదని సూచించారు. ముస్లిం ఎకనమికల్ డెవలప్మెంట్ కమిటీ జిల్లా అధ్యక్షులు ఖాదరవలి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖాదర్‌వలి, పీర్లమాన్యం డెవలప్మెంట్ కమిటీ నాయకులు ఎస్.కె. కాలేషా, ప్రముఖ న్యాయవాది కరీముల్లా మాట్లాడుతూ ముస్లిం పెద్దలతో సంప్రదించకుండా ఖబరస్తాన్‌ను తొలగిస్తామని ప్రకటించటం ముస్లిముల మనోభావాలను దెబ్బతీయటమేనని విమర్శించారు. ఖబరస్తాన్ స్థల రద్దు ప్రక్రియను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నగర కార్పొరేషన్ అధికారులు షాదీఖానాకు నెలవారీ అద్దెల పేరుతో రూ.5 లక్షల అద్దెగా నిర్ణయించడం వ్యాపార ప్రక్రియగా పేర్కొన్నారు. షాదీఖానా నిర్వహణ కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని షాదీఖానా నిర్వహణ విషయమై అధికారులతో పాటు ముస్లిం పెద్దలతో కమిటీని నియమించి నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వమే చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా 'ముస్లిం ఖబరస్థాన్ - షాదీఖానా పరిరక్షణ కమిటీ' పేరున కమిటీని ఏర్పడింది. సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్.బాబు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి.రఘురాం, మైనార్టీ నాయకులు గౌస్‌బాషా, శుభాని భాయ్, పఠాన్ మసూద్ ఖాన్ పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న వక్తలు